RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 256 సోమవారం, ఫిబ్రవరి 02 2026, పేజీలు - 8 వెల : 3/-




# కేంద్ర బడ్జెట్ 2026

## పన్ను చెల్లింపుదారులకు లభించని ఊరట పది కీలక అంశాలివే

**న్యూ ఢిల్లీ :** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం పార్లమెంట్‌లో బడ్జెట్ 2026 ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ బడ్జెట్‌లోకి పది కీలకాంశాలివి.

1. ఈసారి టాక్స్ పేయర్లకు పెద్దగా ఊరట లభించలేదు. ఏప్రిల్ 1 నుంచి అమలు కానున్న కొత్త పన్నుల్లో ఏవైనా పన్ను మినహాయింపులు, కోతలు ఉండొచ్చని భావించినా.. బడ్జెట్‌లో అలాంటివేమీ ప్రకటించలేదు. అయితే, దేశంలో పెట్టుబడులు పెట్టి, క్లౌడ్ సర్వీసెస్ అందించే డాటా సెంటర్లకు మాత్రం సరళమైన పన్ను విధించారు.దీనిప్రకారం 2047 వరకు టాక్స్ హాలిడే ఉంటుంది.

2. కేన్సర్ పేషెంట్లకు ఊరట కలిగించేలా కీలక నిర్ణయం తీసుకున్నారు సీతారామన్. కేన్సర్ చికిత్స కోసం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే అత్యావశ్యక ఔషధాలపై దిగుమతి సుంకాన్ని మినహాయిస్తారు. దీనిలో భాగంగా 17 రకాల ఔషధాలు ధరలు తగ్గుతాయి. అలాగే, అరుదైన వ్యాధుల చికిత్సకు ఉపయోగించే మరో 7 కీలక ఔషధాలపై కూడా దిగుమతి సుంకాలు తగ్గుతాయి. కేన్సర్ చికిత్సలో వాడే మందులు, ఇతర ఔషధాలు, ఆహార పదార్థాలు, పరికరాలపై కూడా సుంకాలు తగ్గుతాయి.

3. కొత్తగా వచ్చే టెక్నాలజీలపై సమీక్ష జరిపేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తారు. సెమీ కండక్టర్ల తయారీ సహా, ఇతర



సేవారంగాలకు ప్రోత్సాహకంగా ఐదేళ్లలో రూ.40,000 కోట్లు కేటాయిస్తారు.4. 2026-27 ఆర్థిక సంవత్సరానికిగాను సైన్యానికి రూ.2.19 లక్షల కోట్లు కేటాయిస్తారు. ఇది గత ఏడాదికంటే 21.84 శాతం అదనం. మొత్తం రక్షణ రంగానికి రూ.7.85 లక్షల కోట్లు కేటాయించారు. ఇది మన జీడీపీలో 11 శాతం.5. వేగంగా, స్థిరమైన అభివృద్ధి సాధించేందుకు తయారీ రంగం, ఇతర చిన్న పరిశ్రమలు వంటి ఆరు కీలక రంగాకు ప్రోత్సాహం అందిస్తారు. ఇండియాను బయో గ్లోబల్ ఫార్మా హబ్‌గా మార్చేందుకు బయో ఫార్మశక్తిమిషన్‌పేరుతో ఐదేళ్లలోరూ.10,000కోట్లు కేటాయిస్తారు.

6. మెగా టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేసి వస్త్ర తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తారు. ఖాదీ, చేతి కళా ఉత్పత్తుల తయారీని ప్రోత్సహించేందుకు మహాత్మా గాంధీ గ్రామ సమాజ్ పథకాన్ని అమలు చేస్తారు.7. బ్యాంకింగ్ రంగాన్ని సమీక్షించేందుకు ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తారు. అలాగే విదేశీ మారక వ్యవస్థను ప్రోత్సహించేందుకు, భారతీయ ఈక్విటీలలో విదేశీయులు పెట్టుబడులు పెట్టేందుకు కమిటీలను ఏర్పాటు చేస్తారు.

8. దేశవ్యాప్తంగా పలు ప్రధాన నగరాలకు ఏడు హై స్పీడ్ రైల్ నెట్‌వర్క్ ఏర్పాటు చేస్తారు. ఇందులో హైదరాబాద్‌కు సంబంధించి రెండు రైళ్లు నడుస్తాయి.ఒకటి చెన్నై, రెండోది పుణే.

9. రేర్ ఎర్త్ మినరల్స్ (అరుదైన ఖనిజాలు) కోసం చైనా వంటి దేశాలపై ఆధారపడకుండా నాలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక కారిడార్లు ఏర్పాటు చేస్తారు. తమిళనాడు, ఏపీ, కేరళ, ఒడిశాలో ఈ కారిడార్లు ఏర్పాటవుతాయి.

10. మెడికల్ టూరిజంను ప్రోత్సహించేందుకు ప్రత్యేక హబ్స్ ఏర్పాటు చేస్తారు. దీనిలో భాగంగా ఆయుష్ కేంద్రాల పేరుతో ఐదు మెడికల్ హబ్స్ ఏర్పాటు చేస్తారు.

## ఇప్పుడు కాదు అప్పుడు మాట్లాడతా

**న్యూ ఢిల్లీ :**ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై (దీబస్త్రవ్ 2026-27) ప్రస్తుతానికి తాను మాట్లాడనని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. సోమవారం పార్లమెంట్ వేదికగా స్పందిస్తానని చెప్పారు. 'బడ్జెట్‌పై రేపు మాట్లాడతాను. పార్లమెంట్ వేదికగా స్పందిస్తాను' అని విలేక రులు అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు.అయితే, కాంగ్రెస్ పార్టీ మాత్రం బడ్జెట్‌పై విమర్శలు ఎక్కుపెట్టింది.



బడ్జెట్ నిస్సారంగా ఉందని కామెంట్ చేసింది. 'బడ్జెట్ మొత్తాన్ని ఇంకా చదవాల్సి ఉన్నప్పటికీ 90 నిమిషాల బడ్జెట్ ప్రసంగాన్ని గమనిస్తే ఇది అంచనాలను అసలేమాత్రం అందుకోలేదనే చెప్పాలి. పూర్తి నిస్సారంగా ఉంది. బడ్జెట్‌లో పారదర్శకత లోపించింది. ముఖ్య పథకాలు, కార్యక్రమాలకు నిధుల కేటాయింపుపై స్పష్టత లేదు' అని కాంగ్రెస్ ఎంపీ జైరామ్ రమేశ్ విమర్శించారు.అంతకుముందు, మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రసంగిస్తూ బడ్జెట్‌ను సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా అభివర్ణించారు. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో దూసుకుపోతోందని అన్నారు. ప్రభుత్వం తన బాధ్యతలన్నిటినీ నెరవేరుస్తుందని హామీ ఇచ్చారు. 2014లో ఎన్డీయే అధికారంలోకి వచ్చిన నాటి నుంచీ దేశం ఆర్థిక క్రమశిక్షణతో సుస్థిరాభివృద్ధి బాటలో సాగుతోందని అన్నారు.

## ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి రూ.1కోటి ఆర్థికసాయం

### - ప్రభుత్వం ప్రకటన




**నిజామాబాద్:** విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య(25) కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. రూ.కోటి నగదు, ఆమె కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ కొలువు ఇవ్వనున్నట్లుగా మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. విధి నిర్వహణలో గాజుల సౌమ్య ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఆమె కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఎక్సైజ్ విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు ఆయుధాలను సమకూర్చుతామని జూపల్లి కృష్ణారావు చెప్పారు.నిజామాబాద్‌లో జనవరి 23వ తేదీన అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముఠాను పట్టుకునేందుకు తన ప్రాణాల్ని సైతం లెక్కచేయకుండా సౌమ్య ప్రయత్నించారు. ఈ క్రమంలో అక్రమ రవాణాదారులు ఆమెను వాహనంతో బలంగా ఢీకొట్టారు. ఈ ఘటనలో ఆమెకు తీవ్రగాయాలు కావడంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌లో సౌమ్యకు చికిత్స అందించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె శనివారం రాత్రి కన్నుమూశారు.సౌమ్య మృతి పట్ల సీఎం రేవంత్ సంతాపం : ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతిపట్ల సీఎం రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు. విధి నిర్వహణలో సౌమ్య ప్రాణాలు కోల్పోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె మృతికి కారణమైనవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులను ఆదేశించారు. సౌమ్య కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని సీఎం హామీ ఇచ్చారు.ప్రభుత్వం అన్నివిధాల అండగా ఉంటుంది : గంజాయి స్మగ్లర్ల దాడిలో తీవ్రంగా గాయపడి, నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతి పట్ల టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో భాగంగా అక్రమ గంజాయి రవాణాను అడ్డుకునే ప్రయత్నంలో ఆమె ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించిన సౌమ్య సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని, ఇలాంటి ఘటనలు ప్రజాస్వామ్య సమాజానికి మచ్చగా మిగులుతాయని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.

## కలలో కూడా అనుకోలేదు కేసీఆర్ భావోద్వేగం

- 'రాష్ట్ర సాధన కోసం వ్యూహ రచన చేసిన గదిలోనే..
- విచారణ ఎదుర్కోవడం దురదృష్టకరం'. కేసీఆర్ ఆవేదన
- కేసీఆర్‌ను ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 1:** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సిట్ అధికారులు విచారిస్తున్నారు. ఆన్ కెమెరా విచారణ జరుగుతోంది. అయితే, సిట్ విచారణకు ముందు పార్టీ నాయకులతో లంచ్ మీట్‌లో పాల్గొన్నారు కేసీఆర్. ఈ సందర్భంగా గులాబీ బాస్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. నందినగర్ నివాసం నుంచి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఊపిరి పోశానని.. ఉద్యమ రచన చేసిన ఈ ఇంటి గదిలోనే విచారణ ఎదురుకోవాల్సి వస్తుందని కలలో కూడా అనుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర సాధన కోసం ఇదే గదిలో ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపానని అన్నారు. ఇదే గదిలో ఎంతో మందితో చర్చలు జరిపానని.. అలాగే ఈ గదిలోనే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వ్యూహ రచన చేశామని ఆనాటి సంగతులను గుర్తుచేసుకున్నారు మాజీ ముఖ్యమంతి. ఇప్పుడు ఇదే గదిలో విచారణను ఎదుర్కోవడం దురదృష్టకరమంటూ పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో కేసీఆర్ ఉద్వేగానికి గురయ్యారుకాగా.. నందినగర్‌లోని నివాసంలో కేసీఆర్‌ను ఐదుగురు సభ్యుల సిట్ బృందం ప్రశ్నిస్తోంది. భవనంలోని రెండో ఫ్లోర్‌లో విచారణ జరుగుతోంది. విచారణ నేపథ్యంలో నందినగర్



నివాసం పరిసరాల్లో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇక ఈ కేసులో ఇప్పటికే మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్ రావును సిట్ విచారించి, స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసిన విషయం తెలిసిందే. మరోవైపు కేసీఆర్‌ను సిట్ విచారణకు పిలిచిన నేపథ్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఎక్కడికక్కడ వారిని అడ్డుకుని అరెస్ట్‌లు చేశారు.

## ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్



### - సీసీ కెమెరాల పర్యవేక్షణలో నిర్వహణ

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ ప్రారంభమవుతాయని, అందుకు 1,440 కేంద్రాలను ఏర్పాటు చేశామని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య వెల్లడించారు. అన్నీ ప్రాక్టికల్ కేంద్రాల్లో 6 నుంచి 8 సీసీ కెమెరాల చొప్పున ఏర్పాటు చేస్తామని, ఇంటర్ బోర్డు కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షిస్తామని తెలిపారు. ఇంటర్ బోర్డు కార్యాలయంలో అధికారులతో కలిసి ఆయన శనివారం విలేకరుల సమావే ంలో మాట్లాడారు.ఎంపీసీ విద్యార్థులు 2,74,007 మంది, బైపీసీ విద్యార్థులు 1,33,415 మంది ప్రాక్టికల్స్‌కు హాజరవుతారని కృష్ణ ఆదిత్య అన్నారు. వారితో పాటు ఒకేషనల్ విద్యార్థులు మరో 1,18,770 మంది (ప్రథమ, ద్వితీయ)

## 140 కోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబం. బడ్జెట్‌పై ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ (2026)పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. ఇది చరిత్రాత్మక బడ్జెట్ అని అభివర్ణించారు. మహిళలో పెరుగుతున్న సాధికారత, దేశంలో అవకాశాల విస్తరణను బడ్జెట్ ప్రతిబింబిస్తోందని అన్నారు. వరుసగా తొమ్మిది సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఏకైక మహిళా ఆర్థిక మంత్రిగా



అరుదైన రికార్డును నిర్మలా సీతారామన్ సొంతం చేసుకున్నారని అన్నారు. ఈ బడ్జెట్ 'పుష్కలమైన అవకాశాలకు హైవే' అని ప్రశంసించారు. 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను వాస్తవరూపంలోకి తీసుకు వచ్చేలా భారతదేశ ఉజ్వల భవితకు గట్టి పునాదిని వేసిందని అన్నారు.కొత్త రికార్డు.. కొత్త ధీమా'ఇవాల్టి బడ్జెట్ చరిత్రాత్మకం. దేశంలోని మహిళా సాధికారతను ప్రతిబింబిస్తోంది. వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళా ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ రికార్డు సృష్టించారు' అని మోదీ అన్నారు. సుదీర్ఘ లక్ష్యాల ఆవశ్యతను వివరిస్తూ, భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ మాత్రమే కాదని, సాధ్యమైన త్వరలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలవాలని 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షగా ఉందని చెప్పారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ నిలబడేందుకు 2026 బడ్జెట్ పటిష్టమైన పునాదిని వేసిందని అన్నారు. వేగానికి ఊతమిచ్చేలా ఉందని అన్నారు.మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ వేగానికి ఊతమిచ్చే రోడ్‌మ్యాప్ ఈ బడ్జెట్ అని, కొత్త, రైజింగ్ ఇండస్ట్రీస్, సన్‌రైజ్ సెక్టార్లకు గట్టి సపోర్ట్ ఇస్తోందని మోదీ అన్నారు. ఇది అసాధారణని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా విశ్వసనీయమైన, ప్రపంచ ప్రజాస్వామ్య భాగస్వామిగా, విశ్వసనీయ క్వాలిటీ సప్లయిర్‌గా ఇండియా పాత్ర గణనీయంగా పెరుగుతోందన్నారు. భారతదేశం ఇటీవల కుదుర్చుకున్న 'మదర్ ఆఫ్ డీల్స్' ప్రయోజనాలు దేశ యువతకు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు దక్కుతాయని అన్నారు. ఆ దిశగా ఈ బడ్జెట్‌లో కీలకమైన చర్యలు తీసుకున్నామని చెప్పారు.


## కక్షసాధింపు ఆలోచనే లేదు : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్:** తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు.. కేసీఆర్‌పై కక్షపూరిత చర్యగా బీఆర్ఎస్ శ్రేణులు అభివర్ణిస్తున్నాయి. బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. 'ప్రభుత్వానికి ఎవరి మీద కక్షసాధింపు ఆలోచన లేదు, ఎవరైనా కక్షసాధింపు అనుకుంటే వారి అభిప్రాయం మాత్రమే. ప్రజాస్వామ్యబద్ధంగా పాలన చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం. విచారణ ప్రక్రియపై నేను కామెంట్ చేయను..



కామెంట్ చేస్తే ఎంక్వైరీపై ప్రభావం పడుతుంది. విచారణ పూర్తయ్యాక.. ఫోన్ ట్యాపింగ్ ఎందుకు చేశారు? ఎవరి కోసం చేశారో తెలుస్తుంది. ఉగ్రవాద నిర్మూలన కోసం చేయాల్సిన ఫోన్ ట్యాపింగ్ కొందరు వ్యక్తులపై చేశారు. కొందరు వ్యక్తులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా విచారణ జరుగుతోంది' అని అన్నారు.బడ్జెట్‌లో అన్యాయం జరిగింది..కేంద్ర బడ్జెట్‌పై భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ..'ఫార్మా రంగానికి హైదరాబాద్ ప్రసిద్ధి. కానీ, బయోఫార్మాలో తెలంగాణకు అవకాశం ఇవ్వలేదు. కేంద్ర బడ్జెట్‌లో ఫార్మా హబ్, క్రీడా శాఖల్లో తెలంగాణకు అన్యాయం జరిగింది. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు భారీ కేటాయింపులు ఉంటాయని ఎంతో ఆశించాం, సీఎం, నేను ప్రధానికి అనేక విజ్ఞప్తులు ఇచ్చాం. అవన్నీ పట్టించుకోలేదు, తెలంగాణ ఏం తప్పు చేసిందని బడ్జెట్ లో అన్యాయం చేశారు టూరిజం ప్యాకెజీలో తెలంగాణను పెట్టకపోవడం బాధాకరం. సెమీ కండక్టర్ రంగంలో తెలంగాణకు మొండిచేయి చూపారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమాన్ని కేంద్రం విస్మరించింది. ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచారు. ఖీ=దీవీ పరిధిని 4 శాతానికి పెంచాలని అడిగాం. తెలంగాణకు అన్యాయం జరుగుతోందని పార్టీలకు అతీతంగా ఎంపీలు పార్లమెంట్‌లో ప్రశ్నించాలని కోరుతున్నా' అని భట్టి విక్రమార్క అన్నారు.

## చంద్రబాబు పాత్ర లేదు స్కిల్ కేసులో ఈడీ క్లారిటీ



**అమరావతి, ఫిబ్రవరి 1:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సీఎం చంద్రబాబు నాయుడికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ క్లీన్ చిట్ ఇచ్చింది. రెండు రోజుల క్రితం విశాఖపట్నంలోని కోర్టులో సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్‌ను ఈడీ దాఖలు చేసింది. ఈ కేసులో చంద్రబాబుకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి సంబంధం లేదని ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కాంట్రాక్ట్‌లో చంద్రబాబు నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని కేసు నమోదు చేశారు.2023 సంవత్సరంలో ఈ కేసులో చంద్రబాబును అరెస్ట్ చేసి.. దాదాపు 53 రోజుల పాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉంచింది జగన్ ప్రభుత్వం. అయితే, ఆంధ్రప్రదేశ్ సీఐడీ ఇప్పటికే ఈ కేసులో చంద్రబాబుకు ఎలాంటి పాత్ర లేదని స్పష్టం చేసి, విజయవాడ ఏసీబీ కోర్టులో కేసును విత్‌డ్రా చేసుకుంది. తాజాగా ఈడీ కూడా తమ దర్యాప్తులో చంద్రబాబు పాత్ర లేదని స్పష్టం చేసింది. ఈ కేసులో మిగతా వ్యక్తుల పాత్రపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జ్‌షీట్ ఫైల్ చేసింది.ఈ కేసులో ప్రభుత్వం నుంచి 10 శాతం నిధులు తీసుకుని వాటిని షెల్ కంపెనీల ద్వారా మళ్లించి పన్ను ఎగవేతకు పాల్పడ్డారని డిజైన్ టెక్, సిమెన్స్ కంపెనీల అధికారులపై కేసులు నమోదయ్యాయి. వీరిపైనే ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది ఈడీ. ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైన తర్వాత ప్రభుత్వానికి ఏం సంబంధం ఉంటుందని అప్పట్లోనే టీడీపీ నేతలు ప్రశ్నించిన విషయం తెలిసిందే.

# రాజకీయం కాదు ప్రజా పాలన ముఖ్యం. ఇదే రేవంతన్న సర్కారు

**- ఉప్పల్ కు బారీగా నిధులు కేటాయించింది కాంగ్రెస్ ప్రభుత్వం.. రజిత పరమేశ్వర్ రెడ్డి..**



**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం గతంలో ప్రతిపక్ష ఎమ్మెల్యే, ఎంపీ ఉంటే.. ఆ నియోజకవర్గం అనాధగా మారేది. ఒక్క రూపాయి నిధులు ఇవ్వకపోయేది. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అందుకు ఉదాహరణ మా ఉప్పల్ నియోజకవర్గం. కాంగ్రెస్ నుండి గెలిచిన ఎమ్మెల్యే లేడు, ఎంపీ లేడు.. అయినా అన్న గీ ఇబ్బంది ఉంది అని అడగ్గానే సీఎం రేవంతన్న నిధులు ఇస్తున్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతీ గల్లీలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఈ పనుల జాతర గతంలో ఏనాడు కనిపించలేదు. పార్టీ ఏదైతే ఏంది, వారంతా నా ప్రజలు.. ఈ తెలంగాణ బిడ్డలు, ఈ నగర వాసులు.. వాళ్ళకు పనులు కావాలి, సంక్షేమ ఫలాలు అందాలి, పార్టీలతో రాజకీయం ఎన్నికలప్పుడు చేద్దాం.. ఇప్పుడంతా అభివృద్ధి ఆలోచనే అని సీఎం రేవంతన్న ఇచ్చిన భరోసా అని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి, జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో ప్రసంగించారు.

# తూతూ మంత్రంగా ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక.

**- కలుపుగోలు లేకపోతే నిలబడదు ఈ ఎన్నిక.**



**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నికలు కేవలం తూతూ మంత్రంగా నిర్వహించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నచ్చిన వ్యక్తులకు ఉన్నత పదవులు, మరికొందరికి డీ పోస్టులు కేటాయించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అర్హత లేని వారికి కూడా కీలక పదవులు అప్పగించడంపై పలువురు సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక మరోవైపు, సభ్యులుగా ఎన్నికైన వారి పేర్లు స్పష్టంగా పేర్కొనకుండా పత్రిక ప్రకటన విడుదల చేయడం అనుమానాలకు తావిస్తోంది. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా లేకపోవడంతో పాటు, ముందే నిర్ణయించినట్లుగా గనకరం చేసినట్టు ఈ ఎన్నికలు జరిగాయనే ఊహాగానాలు ప్రచారంలో ఉన్నాయి. ఈ వ్యవహారంపై ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన పలువురు సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ఎన్నికల తీరుపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. పారదర్శకత లేకుండా జరిగిన ఎన్నికలు సంస్థ విశ్వసనీయతను దెబ్బతీసే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు అని బాధించబడ్డ వ్యక్తి లు ఒక ప్రకటనలో తెలిపారు.

# గుమ్మడిదల మున్సిపల్ 14 వార్డులో డాకురి మొగులయ్యకు ప్రజల నుండి అపూర్వ స్పందన

**- ప్రజా సమస్యలపై పోరాటం చేసే బిఆర్ఎస్ పార్టీ నే గెలిపించాలి**



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**
సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీలోని 14 వార్డులో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాకురి మొగులయ్యకు ప్రజల నుండి అపూర్వస్పందన వస్తుందని ప్రజా సమస్యలపై పోరాడే బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని అయన మీడియా తో మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే తమ పార్టీ అభ్యర్థులు గెలిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నాగారం లో కేసీఆర్ పై సిట్ విచారణ కు వెతిరేకంగా బిఅర్ఎస్ పార్టీ నిరసన ర్యాలీ



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని నాగారం 5వ వార్డులో మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కెసిఆర్ సిట్ విచారణ నోటీస్ లకు నిరసనగా శాంతియుతంగా నాగారం బిఆర్ఎస్ నాయకులు జి.ఆంజనేయులు గౌడ్, చిన్నంరాజు సాయినాథ్ గౌడ్ నిరసన తెలిపారు. సాయినాథ్ గౌడ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ పై ఎన్ని కేసులు వేసినా ఎదుర్కొనేందుకు బి అర్ ఎస్ పార్టీ సిద్ధంగా ఉంటుంది అని అన్నారు.ప్రజా పాలన పక్కకు పెట్టి కక్ష్య సాధింపు చర్యలకు కాంగ్రెస్ పార్టీ పనిచేస్తూ ఉంది అని సాయినాథ్ గౌడ్ దుయ్యబట్టారు. ఈ కార్యక్రమం లో సంపత్ నాయి, విగ్నేష్ మరియు మల్లేష్ పాల్గొన్నారు.

# కేసీఆర్ పై సిట్ విచారణను ఖండిస్తూ పటాన్‌చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ నిరసన



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**



బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు, పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని రామచంద్రాపురం అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో, పార్టీ అధినేత మరియు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ విచారణను తీవ్రంగా ఖండిస్తూ శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమం పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ ఆధర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, కేసీఆర్ పై జరుగుతున్న విచారణ పూర్తిగా రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగమని, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని తీవ్రంగా విమర్శించారు.తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడిని లక్ష్యంగా చేసుకుని, ఆధారంలేని ఆరోపణలతో వేధింపులకు గురి చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవాలని ప్రయత్నిస్తోందని వారు అన్నారు. ఇలాంటి అప్రజాస్వామిక చర్యలను బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ సహించదని స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్,రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ శ్రీ తోంట అంజయ్య యాదవ్ గారు,సర్కిల్ అధ్యక్షుడు శ్రీ పరమేష్ యాదవ్,మరియు పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు.నిరసన కార్యక్రమం అనంతరం డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కేసీఆర్ పై కొనసాగుతున్న సిట్ విచారణను తక్షణమే నిలిపివేసి, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను ాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాటి సత్యనారాయణ,దేవేంద్ర చారి, నర్సింహ,జంగయ్య యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, జైపాల్, హౌస్, అజీమ్,నరేష్, జాన్సన్, మతిన్,వెంకట్ రెడ్డి, జాకిర్, అప్పల భాస్కర్, కుమార్, నర్సింగ్ రావు,కావలి రాములు తదితరులు పాల్గొన్నారు. రానున్న రోజుల్లో కూడా బీఆర్ఎస్ పార్టీ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని నేతలు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో నీలం మధు

**- చిట్కుల్ పోచమ్మ గుడిలో పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం**
**- కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఆయా వార్డు లలో ప్రచారం**
**- ప్రజల నుంచి అపూర్వ స్పందన**





**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**
మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ ప్రచారంలో పాల్గొన్నారు. అదివారం తన స్వగ్రామం చిట్కుల్ నుంచి మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని ఆయన పోచమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ 5,6, వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో కలిసి ఇంటిఇంటికి ప్రచారం సాగించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఆయన ముందుకు సాగారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు 6 గారంటీలను అమలు చేస్తూ ప్రతి ఇంటికి సంక్షేమాన్ని దగ్గర చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని వివరించారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో నిర్లక్ష్యం చేయబడిన అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలను అందిస్తూ రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నాడని తెలిపారు.నూతనంగా ఏర్పడిన ఇస్నాపూర్ మున్సిపాలిటీకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 15 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆ నిధులతో ప్రజలకు కావలసిన రోడ్లు, డ్రైనేజీలతో పాటు తాగునీటి సరఫరా పైప్ లైన్ నిర్మాణాలు మొదలు పెడతామన్నారు. ఈ ప్రాంత ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మన ప్రాంత అభివృద్ధికి విశేషంగా సహకరిస్తున్న కాంగ్రెస్ పార్టీని ఆదరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో 6వ వార్డ్ అభ్యర్థి సుంకరి రవీందర్, 5వ వార్డ్ అభ్యర్థి సంగన్నగారి జ్యోతి, కాంగ్రెస్ శ్రేణులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# కేసీఆర్ నోటీసుపై కొత్తపల్లి లో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం





**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**
సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం కొత్తపల్లి,మరియు నల్లవల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు కక్ష సాధింపు చర్యగా నోటీసులు జారీ చేసినందుకు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, మాజీ సర్పంచ్ సత్తయ్య,నల్లవల్లి ఉప సర్పంచ్ పొచయ్య, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీగాదే ఫయాజ్, దుర్గేష్ ,భాస్కర్,నీరుడి క్రిష్ణ,ఆచారీ,కిషన్, మహేష్,లక్ష్మీనారాయణ, శ్రీనివాస్,క్రిష్ణ, నర్సింలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కక్ష సాధింపు రాజకీయాలు మానుకో రేవంత్ రెడ్డి

**- గుమ్మడిదల బిఆర్ఎస్ నాయకుల హెచ్చరిక**





**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**
తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేయడమే" అని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాల్లో భాగంగానే ఈ సిట్ నోటీసులు జారీ చేసిందని తీవ్రంగా ఖండించారు.సంగారెడ్డి గుమ్మడిదల టోల్ గేట్ వద్ద బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి, నల్ల కండువాలతో రాస్తారోకో నిర్వహిఁచారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ "రేవంత్ రెడ్డి డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేశారు.
ఈ సందర్భంగా ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు--బిఆర్ఎస్ శ్రేణుల మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకుంది.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ తెలంగాణను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దారని అన్నారు. దేశంలోనే కాదు, ప్రపంచ వ్యాప్తంగా కేసీఆర్‌కు గుర్తింపు ఉందని, ఓటుకు నోటు కేసులో ఇరుక్కున్న రేవంత్ రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తూ కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇస్తున్నారని ఆరోపించారు.కేసీఆర్ కి 60 లక్షల మంది కార్యకర్తల మద్దతుతో పాటు నాలుగు కోట్ల మంది ప్రజల ఆశీస్సులు ఉన్నాయని పేర్కొన్నారు. రాజకీయంగా రేవంత్ రెడ్డి బొంద పెడితే పాతాళానికి వెళ్లడం ఖాయమని వ్యాఖ్యానించారు.
రేవంత్ రెడ్డి ప్రభుత్వ మూర్ఖమైన రాజకీయ తీరును ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తప్పకుండా గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు. ఇది చట్టపరమైన విచారణ కాదని, పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యేనని అన్నారు."అధికారం శాశ్వతం కాదు... అహంకారం అంతకంటే శాశ్వతం కాదు. మీలాంటి ఎందరో నియంతలు కాలగర్భంలో కలిసిపోయారు" అంటూ రేవంత్ రెడ్డిపై చింత ప్రభాకర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సింగరేణి, సోలార్ టెండర్లు, ఇతర అవినీతి ఆరోపణల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ సిట్ నోటీసుల డ్రామా చేస్తున్నారని మండిపడ్డారు.
ఆరు గ్యారెంటీల అమలు చేతకాక, ప్రజల కడుపు నింపలేక అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సద్ది విజయ భాస్కర్ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు సదానంద రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మొగులయ్య, శ్రీనివాస్ రెడ్డి, సంజీవరెడ్డి,మంద భాస్కర్ రెడ్డి,శంకర్, వద్దే గోపాల్,వినోద్, సంజీవరెడ్డి, రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న మానవత్వం పేద కుటుంబానికి భరోసా ఇచ్చిన ఏనుగు సుదర్శన్ రెడ్డి

**- సేవ రాజకీయానికి మించిన బాధ్యత**

**- సాయం అనేది సందర్భం కాదు. ఆయన స్వభావం**

**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోచారం డివిజన్ ప్రతాప్ సింగారం గ్రామానికి చెందిన పేద కుటుంబ సభ్యులు బెల్లంపల్లి వెంకటేష్, బెల్లంపల్లి ప్రభాకర్ ఎవరూ లేక, జీవనాధారం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న ఏనుగు సుదర్శన్ రెడ్డి, గతంలో ఇచ్చిన హామీ మేరకు ఈరోజు స్వయంగా అక్కడికి వెళ్లి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి వెంకటేష్‌కు అవసరమైన కాలుకు



శస్త్రచికిత్స (సర్జరీ) పూర్తిగా చేయిస్తానని మరోసారి స్పష్టమైన హామీ ఇవ్వడం పేద కుటుంబానికి కొత్త ఆశను ఇచ్చింది. తమ బాధను దగ్గరుండి విని, ధైర్యం చెప్పిన సుదర్శన్ రెడ్డి మాటలకు వెంకటేష్ ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా పనిచేస్తున్న వైయస్ రెడ్డి ట్రస్ట్, అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఎప్పుడూ అండగా నిలుస్తుందనే విషయాన్ని మరోసారి నిరూపించింది. ట్రస్ట్ అందిస్తున్న ఎనలేని సేవలు గ్రామస్తుల్లో విశ్వాసం, ఆశను నింపుతున్నాయని స్థానికులు కొనియాడారు.

# ఎం ఏ ఈ ఆర్ బాక్స్ క్రికెట్ ను ప్రారంభించిన మందుముల పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్,/**
మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం రామాంతపూర్ శ్రీరమణ పురం కాలనీ లో "బిగ్ బాష్" రూఫ్ టాప్ బాక్స్ క్రికెట్ ను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ యువత చెడుదారిని పడకుండా క్రీడలు దోహద పడుతాయని అన్నారు. శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో అవసరమని ఇలాంటి బాక్స్ క్రికెట్ ను అందరూ వినియోగించుకోవాలన్నారు. బాక్స్ క్రికెట్ నిర్వాహకులు అల్లం ఆంథోనీ రెడ్డి ని ప్రత్యకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో అల్లం ఆంథోనీ రెడ్డి.రెవ్ ఫాదర్ ఆనంద్ భాస్కర్, అల్లం లూర్ధు రెడ్డి, కాలనీ అధ్యక్షులు రత్న రెడ్డి ,సోమనారాయణ, చుక్కల సత్యనార్యణ, శ్రీకాంత్ యాదవ్, అలీమ్,ఉపేందర్ రెడ్డి, బాబు రావు, శ్రీనివాస్,సందీప్ భాస్కర్,రాఘవేంద్ర, జాన్ విల్సన్, పి.లుకాస్, , వినయ్, లక్ష్మా రెడ్డి, బాలస్వామి, వినయ్ రెడ్డి, కర్రె ప్రవీణ్ కుమార్, ప్రతాప్ రెడ్డి, సుధాకర్, నవీన్, మనోహర్, కిషోర్, సుధీర్ రెడ్డి, దిలీప్ రెడ్డి, వినోద్ రెడ్డి, నరేంద్ర, వంశీ, రాయన్న,సంతోష్.తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్ రావునగర్ లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**- ప్రభుత్వం కేసీఆర్ పై అక్రమ కేసులతో 6 గ్యారెంటీలను తప్పించుకొనే ప్రయత్నం ఏ సీట్, అయినా ఎన్ని కేసులైనా బిఆర్ఎస్ బెదరదు...సోమశేఖర్ రెడ్డి.**





ఏఎస్ రావునగర్ రాధిక చౌరస్తాలో ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమై ప్రజా ఆగ్రహాన్ని తప్పించుకునేందుకు డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతుందని తీవ్రంగా మండిప డ్డారు. సిట్ విచారణల పేరిట తెలంగాణ ఉద్యమ నేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును, ఆయన కుటుంబాన్ని వేధించడం కాంగ్రెస్ సర్కారు చేస్తున్న కుట్రగా అభివర్ణించారు. ఈ కక్ష రాజకీయాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు. పదేళ్ల పాలనలో తెలంగాణ రూపురేఖలు మార్చిన కేసీఆర్ పై ప్రభుత్వ వేధింపులను నిరసిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత హామీలు, ఆవేశపూరిత వ్యాఖ్యలు రానున్న రోజుల్లో ప్రజా వ్యతిరేకతను మరింత పెంచుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, సీనియర్ నాయకులు శేరి మనేమ్మ, శిరీషరెడ్డి, రమేష్ చారి, ఎస్ఎ. రహీమ్, యార్లగడ్డ దుర్గ, చిన్నయాదవ్, సత్తమ్మ, గోలి శీను, మాట్ల గిరి, కృష్ణ, శ్రీను, సాంబశివరెడ్డి, ఈ. భాస్కర్, గోవర్ధన్, మల్లేష్, మొగులయ్య, పంతులు నరసింహ, చారి, బడేటి చిన్న, సకినాల రవి, పి. కుమార్, పష, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం కేసీఆర్ పై కక్షపూరిత విచారణకు నిరసనగా మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా, రాస్తారోకో కార్యక్రమం.





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర సాధకుడు, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను విచారణ పేరుతో ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్ ప్రభుత్వం టెలిఫోన్ టాపింగ్ పేరిట వేధింపులకు వ్యతిరేకంగా శంకర్ పల్లి పట్టణంలోని ప్రధాన చౌరస్తా లో ఆదివారం మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గండిచేర్ల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా, రాస్తారోకో కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కుట్రపూరిత సీట్ విచారణ జరుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికలు వస్తున్నందున ఇలాంటి డ్రామాలు సీఎం ఆడుతున్నారని దుయ్యబట్టారు. ఎన్ని కేసులు పెట్టిన ఈ మున్సిపల్ ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలుపొందుతారని చెప్పారు. శాంతియుతంగా ఉదయం బీడీఎల్ చౌరస్తా నుండి, శంకర్ పల్లి ప్రధాన చౌరస్తా వరకు నల్ల బ్యాడ్జీలను పెట్టుకొని ర్యాలీగా వచ్చి రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. కొంతసేపు రాస్తారోకో కూడా చేశారు. శంకర్ పల్లి మండల, మున్సిపల్ బి ఆర్ ఎస్ నాయకులు, అబ్బర్వర్లు పల్లా ప్రవీణ్ రెడ్డి, కాసాని వీరేశం ముదిరాజ్, శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజు నాయక్, మాజీ ఎంపీపీ బాల చిన్న నరసింహులు, నాయకులు బందే లింగం ముదిరాజ్, మహాలింగాపురం, శేరిగూడ, మాసాని గు డా సర్పంచులు రాఘవేందర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, ప్రభు గౌడ్, మల్లికార్జున్, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, సత్యనారాయణ, ప్రభాకర్ రెడ్డి, సుధాకర్, మహాలింగాపురం మాజీ ఎంపీటీసీ యాదగిరి, సీనియర్ నాయకులు లక్ష్మీ నరసింహ రెడ్డి, అశోక్ రాజు, పాండు కిరణ్, శ్రీకాంత్, బుర్కాపురం కుమార్, వెంకట్ రెడ్డి, మహేందర్ రెడ్డి, రవి, మానయ్య, టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశ్రామిక వాడలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలి



**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
పారిశ్రామిక వాడలో అత్యవసర నిమిత్తం ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ముప్పిరెడ్డిపల్లి మాజీ ఉప సర్పంచి బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సాదు సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముప్పిరెడ్డిపల్లి,కళ్లకల్ కూచారం,జీడిపల్లి ,కొండాపూర్ ,బండ తిమ్మాపూర్ గ్రామాలలో సుమారుగా 1500 ఎకరాల టిజిఐఏసి పరిశ్రమలు ఏర్పాటు చేయడం జరిగింది. కానీ ఏదైనా అనుకోని సంఘటనలో విద్యుత్ ప్రమాదం జరిగితే అదుపులోకి తేవడానికి ఫైర్ స్టేషన్ లేకపోవడంతో బారీ ఆస్తి నష్టం ప్రాణా నష్టం జరుగుతుందని అన్నారు. ఈ విషయంపై పలు మార్లు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఎటువంటి స్పందన లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైన అధికులు స్పందించి ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.

# కేసీఆర్ పై అక్రమ కేసులకు కు గాను ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం

**- భారీ సంఖ్యలో అభిమానుల వెతిరేక నినాదాలు.**






**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశానుసారంచర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు నెమూరి మహేష్ గౌడ్ ఆధ్వర్యంలోతెలంగాణ ఉద్యమ యోధుడు , కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ని ప్రభుత్వం అక్రమ కేసులతో వేధించడం అత్యంత హేయమయిన చర్య అందుకు నిరసనగా చక్రిపురం చౌరస్తాలో ప్రభుత్వ దిష్టిబొమ్మను బిఅర్ఎస్ పార్టీ శ్రేణులు దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నెమూరి మహేష్ గౌడ్ మాట్లాడుతూ తన ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ సాధించిన యోధుడు కేసీఆర్ పై అక్రమకేసులు పెట్టడం తెలంగాణ జాతిని అవమానించడమే అని నెమురి మహేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమ కేసులకు అదిరేది లేదు బెదిరేది లేదు అని ఏ షీట్, అయినా బి అర్ ఎస్ పార్టీ ఎదుర్కొంటుంది అని తెలిపారు. పెద్దా సంఖ్యలో అభిమానుల నినాదాలతో తెలంగాణ తల్లి చౌరస్తా దద్దరిల్లింది. వాడెవ్వడు విడెవ్వడు కేసీఆర్ , కేటీఆర్ కు అడ్డేవ్వడు.... అంటు అభిమానులు జై కొట్టారు. జై కేసీఆర్, కేటీఆర్, బి ఎల్ ఆర్ అంటూ నినాదాలతో చౌరస్తా దద్దరిల్లింది అని నెమురి మహేష్ గౌడ్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు , సీనియర్ నాయకులు ,విద్యార్థి నాయకులు , మహిళ నాయకురాళ్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్ వద్ద హైటెన్షన్.. బీఆర్ఎస్ శ్రేణులు, పోలీసుల మధ్య తోపులాట

**హైదరాబాద్:** రాజకీయ కక్షతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను వేధిస్తున్న కాంగ్రెస్ సర్కార్ దుర్మార్గపు వైఖరిపై హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ వద్ద గులాబీ దళం భగ్గుమన్నది. బంజారాహిల్స్ నందినగర్‌లోని కేసీఆర్ నివాసంలో సిట్ విచారణ నేపథ్యంలో తెలంగాణ భవన్‌కు బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివచ్చి నిరసనలు చేపట్టారు. సీఎం డౌన్‌డౌన్ అంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా



నినాదాలు చేశారు. రైతన్న సురేశ్ యాదవ్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మకు బీఆర్ఎస్ కార్యకర్తలు ఉరివేశారు. అనంతరం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ క్రమంలో పోలీసులు, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి బీఆర్ఎస్ కార్యకర్తలు బయల్దేరారు. అనుమతి లేదంటూ వారిని పోలీసులు అడ్డుకునేందుకు యత్నించడంతో తోపులాట జరిగింది. ఈ తోపులాటలో ఓ మహిళ కిందపడింది. మరోవైపు నందినగర్‌లోని కేసీఆర్ నివాసం దగ్గర కూడా ఉద్రిక్తత నెలకొంది. కేసీఆర్ నివాసానికి వెళ్లేందుకు బీఆర్ఎస్‌వీ కార్యకర్తలు ప్రయత్నించారు. దీంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు

# మందుమూల మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

- ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు..
- ఆలయంలో ప్రత్యేక పూజలు










**రామచంద్రాపురం,వాస్తవ తెలంగాణ న్యూస్:** రామచంద్రపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస నగర్ కాలనీలో గల మందుమూల శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో ఆదివారం నిర్వహించిన కళ్యాణ మహోత్సవం, జాతర ఉత్సవంలో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు మేల తాళాలతో, డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు జాతరలు ప్రతీకలని అన్నారు. మల్లన్న స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, కురుమ సంఘం ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెడు వ్యసనాలకు బానిసై భారీ మొత్తంలో చోరీకి పాల్పడి



**జహీరాబాద్, ఫిబ్రవరి 1 :** చెడు వ్యసనాలకు బానిసై సులువుగా డబ్బులు సంపాదించాలని తాళాలు వేసిన ఉన్న ఇండ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న కర్ణాటకకు చెందిన వ్యక్తిని న్యాల్కల్ మండలం హద్నూర్ పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు దొంగతనానికి పాల్పడిన వ్యక్తి అరెస్టుకు సంబంధించిన వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.ఈ నెల 27వ తేదీన న్యాల్కల్ మండలం ఖలీల్ పూర్ గ్రామానికి చెందిన జైపాల్ రెడ్డి ఇండ్లకు తాళాలు వేసి ఉండడంతో కర్ణాటకలోని బీదర్ పట్టణ సమీపంలోని తాలూడి కాలనీకి చెందిన షేక్ మహబూబ్ (32) అనే వ్యక్తి దొంగతనాలకి పాల్పడి బంగారం నగదును ఎత్తుకెళ్లాడు. ఈ విషయమై బాధితుల ఫిర్యాదు మేరకు హద్నూర్ ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఆదివారం మండలంలోని గంగువార్ చౌరస్తాలో ఎస్ఐ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేస్తున్న క్రమంలో ఒక ఆటో డ్రైవర్ తన వాహనాన్ని అతివేగంగా, నడుపుకొంటూ వచ్చి వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులను చూసి పారిపోతుండగా ఆ వ్యక్తిని వెంబడించి పట్టుకున్నారు. అతడిని విచారించగా తాను చేసిన నేరాన్ని ఒప్పుకున్నాడు.నిందితుడు కర్ణాటకలోని బీదర్ పట్టణానికి చెందిన తాలూడి కాలనీ చెందిన షేక్ మహ్మద్ గా గుర్తించారు. నిందితుడు నుంచి రెండు తులాలన్నార బంగారం వేయి రూపాయల నగదు ఆటోను స్వాధీనం చేసుకున్నారు . ఈ మేరకు నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు. ఈ కేసును చేదించిన హద్నూర్ ఎస్సై దోమ సుజిత్, సిబ్బంది సేవాలాల్, అభినేర్ , తమ్మాలి రాజశేఖర్ , సాయి కిరణ్ , మహేష్ బాబు పాండులను సీఐ జక్కుల హనుమంతు అభినందించారు.

# 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా రేణుక శ్రీనివాస్ గౌడ్ భారీ ఎత్తున ర్యాలీతో నామినేషన్





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**సంగారెడ్డి జిల్లా సదాశిపేట పట్టణం 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్ గౌడ్ బాణాసంచా పేలుల్లతో మహిళలు వార్డు ప్రజలతో భారీ ఎత్తున ర్యాలీతో నామినేషన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా రేణుక శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తనకు ఒక అవకాశం ఇచ్చినట్లయితే వార్డును సుందర వందనంగా తీర్చిదిద్దుతానని, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి గార్ల సహకారంతో వార్డును అభివృద్ధి దిశగా తీసుకెళ్తానన్నారు.ఈ కార్యక్రమంలో 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్ వార్డ్ ప్రజలు, మహిళలు,యువకులతో కలిసిభారీ ఎత్తున నామినేషన్ దాఖలు చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో మాతో కలిసి పాల్గోని నామినేషన్ కార్యక్రమాన్ని విజయ వంతం చేసిన అమ్మలకు అక్క చెల్లెలు అన్న తమ్ములు అందరికీ పేరు పేరునాధన్యవాదాలు పట్టణ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 26వ వార్డ్ అభ్యర్థిగా అపర్ణ శివరాజ్ పాటిల్ నామినేషన్

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో 26వ వార్డు అపర్ణ శివరాజ్ పటేల్ మున్సిపల్ ఎన్నికల అబ్జర్వర్ మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి, సపనదేవ్, టిఆర్ఎస్ నాయకులు చింత సాయినాథ్, ఆత్మకూరు నగేష్శివరాజ్ పాటిల్ , అమరేందర్ రెడ్డి, సులగంటి సిద్దేశ్వర, గందిగా రాజు, అన్నిశెట్టి జయప్రకాశ్, రాచప్ప, ప్రవీణ్, సతీష్, వాసు, వైద్యనాథ్, రేవనప్ప, అనిల్ కుమార్, సుకుమార్, మరియు 26వ వార్డు సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు అంతకుముందు స్థానిక బసవేశ్వర మందిరంలో నామినేషన్ పత్రాలను పూజా కార్యక్రమం నిర్వహించి అక్కడి నుండి బసవేశ్వర చౌక్ వరకు ర్యాలీగా వెళ్లి నామినేషన్ సమర్పించడం జరిగినది





# 2025-2026-27 GHMC బడ్జెట్ --- మొదటి సారి రూ.11,460 కోట్లు ఆమోదం





**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్**
మేడ్చల్ జిల్లా కాప్ర మండలం చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి కౌన్సిల్ సమావేశం గ్రేటర్ హైదరాబాద్ హర్షం వ్యక్తం చేశారు.మునిసిపల్ కార్పొరేషన్ 2025-2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.11,460 కోట్ల బడ్జెట్‌ను ఆమోదించింది. ఇది గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చరిత్రలోనే అత్యధిక బడ్జెట్ కాగా, ప్రస్తుత పాలక మండలికి ఇది చివరి బడ్జెట్ సమావేశం.ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో రేవంతన్న ప్రజా పాలనలో పట్టణా అభివృద్ధి కి పెద్దపేట వేసారు. ఇందులో ప్రధాన అంశాలు..మొత్తం బడ్జెట్ పరిమాణం: రూ.11,460 కోట్లువిలీన మున్సిపాలిటీల అభివృద్ధికి: రూ.2,260 కోట్లు

పాత గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధికి: రూ.9,200 కోట్లు గత ఏడాది ఆదాయ మిగులు: రూ.2,384 కోట్లు మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి -- రోడ్లు, బ్రిడ్జీలు, సి ఆర్ ఎం పి, హెచ్ సి ఐ టి ఆర్ ప్రాజెక్టులు స్టాండింగ్ కమిటీ, కౌన్సిల్ సమావేశాల్లో బడ్జెట్‌కు అధికారిక ఆమోదం తెలిపిందని అని కౌన్సిల్ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లాపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ఒక ప్రకటన లో తెలిపారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహద పడతాయి

## - పుల్కల్ ఎస్ ఐ విశ్వజేన్

**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ ఫిబ్రవరి 01**
విన్నర్ గా గెలిచిన శివంపేట్ టీంకు పదివేల బహుమతి తోపాటు ట్రోఫీని అందజేసిన ఎస్ఐ పుల్కల్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని పెద్దరెడ్డిపేట గ్రామ నాయకులు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అంజయ్య ఆధ్వర్యంలో నడిచిన క్రికెట్ టోర్నమెంట్ కు భారీ స్పందన లభించింది ఉమ్మడి మండల పరిధిలోని 37 టీములు పాల్గొన్నాయని పది రోజులుగా నడిచిన ఈ టోర్నమెంట్ ఎటువంటి గొడవలు లేకుండా సామరస్యంగా నడవడంతో మేనేజ్మెంట్ ను ఎస్సై విశ్వజన్ అభినందించారు సెమీ ఫైనల్లో పుల్కల్ జట్టు తో సింగూర్ రెసిడెన్షియల్ జట్టు పోటీ పడగా రెసిడెన్షియల్ జట్టు గెలిచి ఫైనల్ కు వెళ్ళింది కొర్పోల్ శివంపేట్ రెండు జట్టులు తలపడ గా శివంపేట్ జట్టు గెలుపొంది ఫైనల్ కు చేరింది ఫైనల్ లో రెసిడెన్షియల్ జట్టు పై శివంపేట్ జట్టు విజయం సాధించి ట్రోఫీని అందుకుంది ఈ సందర్భంగాఎస్సై విశ్వజన్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దేహదారుఢ్యానికి ఎంతగానో తోడ్పడతాయని యువకులు చెడు దారి పోకుండా ఆటపైన దృష్టి పెడతారని ఆటలు యువతకు చాలా అవసరమని క్రీడా స్ఫూర్తిని కూడా అలవర్చుకోవడానికి ఎన్నో విషయాలు తెలుసుకోవడానికి కూడా ఆటలు ఉపయోగపడతాయని ఆయన అన్నారు మండల స్థాయిలో గెలిచినవారు తాలూకా సాయి జిల్లా స్థాయి లెవల్లో కూడా వెళ్లాలని ఆయన కోరారు ఓడిన జట్టు తర్వాత నిర్వహించే టోర్నమెంట్లలో గెలుపుకు కృషి చేసుకోవాలని ఆయన సూచించారు గెలిచిన జట్టుకు పదివేల బహుమతి గాండ్ల సతీష్ పదివేల రూపాయల బహుమతిని అందజేశారు ఎస్సై విశ్వజిన్ ట్రోఫీని అందజేశారు ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డిపేట్ గ్రామానికి చెందిన రమేష్ పటేల్ అన్నదానం చేసి యువతను ఆకట్టుకున్నాడు మన్నె ఫౌండేషన్ అధినేత ప్రణయ్ తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు సహాయార్థం కబడ్డీ టోర్నమెంట్ మార్చ్ 5 తేదీన హైదరాబాద్ లో నిర్వహించడం జరుగుతుంది అతను కూడా మాట్లాడుతూ తెలంగాణ కోసం పోరాడిన కుటుంబాలకు ఆర్థిక సహాయం, ఇన్సూరెన్స్ , పింఛన్ వంటి అనేక కార్యక్రమాలు సామాజిక సేవాద్వారా చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు అంజయ్య, సింగూర్ సర్పంచ్ శ్రీనివాస్, ముది మాణిక్యం సర్పంచ్ రమేష్, రాయపాడు సర్పంచ్ లక్ష్మి రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోయిని శ్రీనివాస్, బిజెపి మండల నాయకులు రమేష్ పటేల్, సిడిఆర్ యువసేన అధ్యక్షుడు గాండ్ల విక్రం, సిడిఆర్ యువసేన నాయకులు సతీష్ కుమార్, యువజన నాయకులు ప్రేమ్ కుమార్, ఎంపైర్స్ గా పోచారం మహేష్, ఖయ్యూం లు ఉన్నారు ఈ టోర్నమెంట్లో భారీ సంఖ్యలో యువత పాల్గొన్నారు.





# సౌమ్య మృతి నిందితులపై కఠిన చర్యలకు సీఎం ఆదేశాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 1:** ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో సౌమ్య ప్రాణాలు కోల్పోవడంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. సౌమ్య మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.సౌమ్య మృతి బాధాకరం: సుదర్శన్ రెడ్డిఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతి పట్ల ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సంతాపం ప్రకటించారు. సౌమ్య మృతి చెందడం బాధాకరమన్నారు. గంజాయి స్మగ్లర్ల దాడిలో తీవ్రంగా గాయపడిన సౌమ్యను కాపాడుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేసిందని తెలిపారు. మత్తు పదార్థాల రవాణా, వినియోగంపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందన్నారు. సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.తొమ్మిది రోజులు మృత్యువుతో



పోరాడినిజామాబాద్‌లో గంజాయి స్మగ్లర్లను పట్టుకునే ప్రయత్నంలో గాయపడిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతి చెందారు. దాదాపు తొమ్మిది రోజుల పాటు మృత్యువుతో పోరాడిన సౌమ్య.. శనివారం రాత్రి మరణించారు. జనవరి 23న రాత్రి మాధవనగర్ వద్ద సౌమ్యను గంజాయి ముఠా కారుతో ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడ్డ సౌమ్యను చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడటంతో ఒక కిడ్నీ, ప్లీహం తొలగించారు నిమ్స్ వైద్యులు. అయితే చికిత్స పొందతూ పరిస్థితి విషమించడంతో సౌమ్య మృతి చెందారు. సౌమ్య మృతితో ఆమె స్వగ్రామం మోస్రలో విషాద ఛాయలు అలముకున్నాయి. సాయంత్రానికి సౌమ్య మృతదేహం స్వగ్రామానికి చేరనుంది. సౌమ్య తల్లిదండ్రులు గాజుల సాయిలు, చంద్రకళలు వారాంతపు సంతలో వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. 2024 బ్యాచ్‌కు చెందిన సౌమ్యకు మొదటి పోస్టింగ్ నిజామాబాద్‌లోనే.

# సిట్‌కు సహకరించండి తప్పు చేస్తే శిక్ష అనుభవించండి

**హైదరాబాద్, ఫిబ్రవరి 1:** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎం కేసీఆర్‌ను సిట్ విచారణకు పిలిచిన నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆందోళనలపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ... 'పింకీలకు నా సూటి ప్రశ్న' అంటూ గులాబీ నేతలను ఉద్దేశించి పలు ప్రశ్నలు సంధించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇస్తే తెలంగాణ ఆత్మ గౌరవం అంటూ లబోదిబోమంటున్నారని.. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్‌కు తెలియకుండా ఫోన్ ట్యాపింగ్ కోసం ఇజ్రాయిల్ నుంచి పరికరాలు కొనుగోలు చేస్తారా అని నిలదీశారు. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్‌లో సీసీ కెమెరాలు బంద్ చేసి పరికరాలు, ఫైల్స్ ధ్వంసం చేసి మూసీ నదిలో, వికారాబాద్ అడవుల్లో పడేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందో పింకీలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా ఎవరినీ ఎదగకుండా చేద్దామనే కుట్ర చేశారని ఎంపీ ఆరోపించారు.ఫోన్ ట్యాపింగ్ ఆధారాలు చెరిపేసి ఇప్పుడు తెలంగాణ ఆత్మ గౌరవం గుర్తుకు వస్తుందా అని ఫైర్ అయ్యారు. కేసీఆర్ హయాంలో తెలంగాణ పౌర హక్కులు హరించబడ్డాయని.. ప్రతిపక్ష నాయకులు, అధికారులు, సొంత బిడ్డ, అల్లుడి ఫోన్ ట్యాప్ చేశారని విమర్శించారు. తెలంగాణలో అరాచక పాలన చేశారని కవిత చెప్పారని తెలిపారు. టీఆర్ఎస్ పేరులో తెలంగాణ అనే పదాన్ని తీసివేసి బీఆర్ఎస్ అని పెట్టినప్పుడు తెలంగాణ ఆత్మగౌరవం ఎక్కడికి పోయిందని నిలదీశారు. తెలంగాణ ప్రజలకు ముళ్ళు



గుచ్చుకుంటే పంటితో తీస్తా అని కేసీఆర్ చెప్పారని.. తెలంగాణ అమరవీరులను విస్మరించినప్పుడు కేసీఆర్‌కు తెలంగాణ ఆత్మ గౌరవం గుర్తుకు రాలేదా అని ఎంపీ ప్రశ్నలు సంధించారు.ంపీ అడిగిన ప్రశ్నలివే.'గద్దర్‌ను నీ గేటు దగ్గర ఆపినప్పుడు ఆత్మగౌరవం ఎటు పోయింది. తెలంగాణ జేఏసీ చైర్మన్ కోదండరాంను అర్ధరాత్రి తలుపులు బద్దలు కొట్టి తీసుకువెళ్లినప్పుడు ఆత్మ గౌరవం గుర్తుకు రాలేదా..? మహమూద్ అలీ హోంమంత్రిగా ఉంటే ప్రగతి భవన్ గేటు బయట నుంచి వెనక్కి పంపలేదా...? బీసీ బిడ్డ ఈటెల రాజేందర్‌ను మానసికంగా క్షోభ పెట్టలేదా...? మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేశారు కదా...? ఉచిత బస్సుల విషయంలో మహిళలను కించపరిచే విధంగా కేటీఆర్ మాట్లాడినప్పుడు ఆత్మ గౌరవం ఎటు పోయింది? ఎప్పటికీ మేమే అధికారంలో ఉంటాము. ఫోన్ ట్యాపింగ్‌లు చేస్తామని విర్రవీగారు. ఆడ బిడ్డల తల్లులు వచ్చి మా బిడ్డల భవిష్యత్ ఏంటి అని అడిగితే మా కోసం కన్నారా అని అన్నప్పుడు కేటీఆర్‌కు ఆత్మ గౌరవం గుర్తుకు రాలేదా...? నిరసనల పేరుతో తెలంగాణ ప్రజల ముందు డ్రామాలు చేస్తున్నారు' అంటూ ఎంపీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.కేసీఆర్ తెలంగాణ జాతిపిత కాదు..తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్‌ను తరిమికొట్టి ఆత్మ గౌరవాన్ని కాపాడారని ఎంపీ అన్నారు. దళితులను ముఖ్యమంత్రి చేస్తానని కేసీఆర్ మోసం చేయలేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ తెలంగాణ జాతిపిత కాదన్నారు. తెలంగాణ రాగానే తన కుటుంబంలో ఐదుగురికి కేసీఆర్ ఉద్యోగాలు ఇచ్చారని.. ఇంటికో ఉద్యోగం అని ప్రజలను మోసం చేశారని విమర్శించారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తెలంగాణను దోచుకున్నారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ సీఎంకు తెలియకుండా జరగదని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రభాకర్ రావు ఎందుకు పారిపోయారని నిలదీశారు. బీఆర్ఎస్ పదేళ్ల విధ్వంసం తెలంగాణ ప్రజలకు తెలుసన్నారు. డ్రామారావు.. అగ్గిపెట్టె డ్రామాలు బంద్ చేయాలి అంటూ ఎద్దేవా చేశారు. కేసీఆర్ రాయలసీమ వెళ్లి రతనాలసీమను చేస్తాను అని అన్నప్పుడు తెలంగాణ ఆత్మ గౌరవం ఎటు పోయిందని అడిగారు. 'సిట్‌కు సహకరించండి, తప్పు చేస్తే శిక్ష అనుభవించండి' అని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో ప్రజాక్షేత్రంలోకి పోకుండా కాంగ్రెస్ కుట్రలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 1:**చట్ట విరుద్ధంగా కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇచ్చారు. ఉద్దేశ పూర్వకంగా సిట్ ఏర్పాటు చేశారు. వంద రోజుల్లో ఇస్తామని చెప్పిన ఆరు గ్యారెంటీల గురించి ప్రజలు అడుగుతున్నారని బీఆర్ఎస్ విప్ కేపీ వివేకానంద గౌడ్ ప్రశ్నించారు.కేసీఆర్ సిట్ విచారణ నేపథ్యంలో తెలంగాణ భవన్‌కు పెద్ద సంఖ్యలో తరలివ చ్చిన పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి రాష్ట్రానికి ఒక్క మంచి పని చేసింది లేదు. కక్షపూరిత రాజకీయాలు చేయడమే సరిపోతుందని అన్నారు. పాలన గాలికి వదిలేసి మా నాయ కులపై కేసులు పెట్టారుచట్ట విరుద్ధంగా కేసీఆర్ కు సిట్ నోటీసు లు ఇచ్చారు. ఉద్దేశపూర్వకంగా సిట్ ఏర్పాటు చేశారు. వంద రోజుల్లో ఇస్తామని చెప్పిన ఆరు గ్యారెంటీల గురించి ప్రజలు అడుగుతున్నారు. రాష్ట్రాన్ని నిర్బంధంలో నడిపిస్తున్నారన్నారు బీఆర్ఎస్ విప్ కేపీ వివేకానంద . అప్రకటిత ఎమర్జెన్సీ తలపించ ేలా పాలన ఉంది.చట్టాన్ని, సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించి కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారన్నారు.కీలు బొమ్మగా మారిన పోలీసులు..ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్ ఉంటారని



ప్రభుత్వానికి తెలుసు. సిట్ అధికారులను కావాలని నందినగర్ లో సిట్ నోటీసులు ఇచ్చారు. సజ్జనార్‌ను ప్రశ్నిస్తున్న మా పార్టీ నాయకుడు హరీష్ రావు అడ్రస్ సిద్దిపేటలో ఉంటే హైదరాబాద్‌లో నోటీసులు ఎలా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పోలీసులు కీలు బొమ్మగా మారారని వివేకానంద గౌడ్ పేర్కొన్నారు.రేవంత్ రెడ్డికి చదువు కాదు సంస్కారం అవసరమని కేపీ వివేకానంద గౌడ్ చురకలంటించారు. రేవంత్ రెడ్డి గైడెన్స్ ప్రకారమే కేసీఆర్‌కు సిట్ నోటీసులు. వైఫల్యం కప్పి పుచ్చుకునేందుకు ఇలాంటి డైవర్షన్ పాలిటిక్స్. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా క్షేత్రంలోకి పోకుండా ఇలాంటి కుట్ర చేస్తున్నా రని. రేవంత్ రెడ్డిది సంకుచిత ఆలోచన అని కేపీ వివేకా నంద గౌడ్ మండిపడ్డారు.హుందాగా రాజకీయాలు చెయ్యాలి. చట్టానికి లోబడి పోలీసులు పని చెయ్యాలన్నారు. ప్రభుత్వం వైఫల్యం సోషల్ ఎకనమిక్ సర్వేలో స్పష్టంగా బయట పడింది. కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డను వెంటనే రిపేర్ చేయాలని చెప్పింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి ఆధారాలు లేవు.కావాలని ఫోన్ ట్యాపింగ్ పేరుతో డ్రామా చేస్తున్నారు. రెండేళ్లగా విచారణల పేరుతో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు.ప్రభుత్వంలోకి వచ్చిన దగ్గర నుంచి కమిషన్లు , విచారణలు తప్ప చేసింది ఏం లేదు.కేసీఆర్ ఒక శక్తి, తెలంగాణ రాష్ట్రానికి ఒక మహానేత. అందరం కేసీఆర్ కు సంఘీభావంగా ఉన్నామన్నారు. ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే మా ధవరం కృష్ణా రావు ,బీఆర్ఎస్ రాగిడి లక్ష్మా రెడ్డి పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో రాజీ లేని బడ్జెట్: ఎంపీ ఈటల రాజేందర్

**ఢిల్లీ, ఫిబ్రవరి 1 :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్.. దేశాభివృద్ధిలో రాజీ పడకుండా ఉందని బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. రూ.53 లక్షల కోట్లకు పైగా అంచనాలతో బడ్జెట్ ఉందని పేర్కొన్నారు. దేశ ప్రజల హితమే ధ్యేయంగా బడ్జెట్ ఉందని చెప్పుకొచ్చారు. ఢిల్లీ వేదికగా ఆదివారం ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. గత బడ్జెట్ కంటే ఎక్కువగా రూ.1.50 లక్షల కోట్ల నిధులను గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కేటయించారని వెల్లడించారు. దేశంలో 7 శాతం జీడీపీ పెరగడానికి యువత, విద్యార్థులను ప్రోత్సహించే ందుకు స్టార్టప్‌కి పెద్ద పీట వేశారని తెలిపారు.యువతను ప్రోత్సహించేలా..యువతను ప్రోత్సహించేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుందని ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు.



క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్‌కి కేంద్రం రూ.12 లక్షల కోట్ల నిధులు కేటాయించిందని వివరించారు. ప్రతి జిల్లాకు ట్రామా సెంటర్ ఏర్పాటు కానుందన్నారు. కేన్సర్‌తో సహా 17 రకాల మందుల ధరలు తగ్గనున్నాయని తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల వారీగా.. బడ్జెట్‌లో పెద్దపీట వేశారని చెప్పుకొచ్చారు. దిగుమతులు తగ్గించుకునేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. మొత్తంగా బడ్జెట్‌లో పేదలు, యువత, విద్యార్థులకు పెద్దపీట వేశారని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసుపై ఈటల కీలక వ్యాఖ్యలు..ఫోన్ ట్యాపింగ్ కేసుపై ఎంపీ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ సిట్ విచారణపై స్పందించారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ఇప్పటికే రుజువైందని తెలిపారు. సిట్‌కి లోబడి విచారణ ఉంటుందని ఎంపీ ఈటల రాజేందర్ వెల్లడించారు.

# ఏబీఎన్‌పై దాడిని ఖండించిన కేంద్ర మంత్రులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 1 :** బీఆర్ఎస్ భవన్ దగ్గరకు కవరేజ్ కోసం వెళ్లిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థలకు చెందిన కెమెరా జర్నలిస్ట్ పవన్‌పై (ఆదివారం) బీఆర్ఎస్ కార్యకర్తలు మూకుమ్మడిగా దాడికి పాల్పడ్డారు. ఈ దాడిని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు కేంద్ర మంత్రులు వేర్వేరుగా ఓ ప్రకటన విడుదల చేశారు.దాడి మంచి సంప్రదాయం కాదు: కిషన్‌రెడ్డిమీడియా ప్రతినిధిపై దాడి మంచి సంప్రదాయం కాదని తెలిపారు. దాడి చేసిన వారిని గుర్తించి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అందరూ దీన్ని ఖండించాలని కోరారు. బాధ్యతగల రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. గతంలో మీరు పదేళ్లు ప్రభుత్వంలో ఉన్నారని.. ఇది మంచి సంస్కృతి కాదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.బీఆర్ఎస్ గూండాల



తీరు బాధకరం: బండి సంజయ్‌తెలంగాణ భవన్ వద్ద ఏబీఎన్ సిబ్బందిపై బీఆర్ఎస్ కార్యాకర్తల దాడి అమానుషమని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కవరేజ్ నిమిత్తం వెళ్లిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థలకు చెందిన కెమెరా జర్నలిస్ట్ పవన్‌పై బీఆర్ఎస్ గూండాల తీరు బాధకరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియాది కీలక పాత్ర అని ఉద్ఘాటించారు. ప్రజల కోసం పనిచేసే నాలుగవ స్తంభంపై బీఆర్ఎస్ దాడులు చేస్తామంటే చూస్తూ ఉరుకోమని బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు.దాడి అమానుషం: మంత్రి తుమ్మలతెలంగాణ భవన్ వద్ద ఏబీఎన్ సిబ్బందిపై బీఆర్ఎస్ కార్యకర్తల దాడి అమానుషమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. కవరేజ్ నిమిత్తం వెళ్లిన ఏబీఎన్ సిబ్బందిపై బీఆర్ఎస్ గూండాల తీరు బాధాకరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియాది కీలక పాత్ర అని చెప్పుకొచ్చారు. ప్రజల కోసం పనిచేసే నాలుగవ స్తంభంపై బీఆర్ఎస్ దాడులు చేస్తామంటే చూస్తూ ఉరుకోమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు.

# ఎన్ని కుట్రలు చేసినా తలొగ్గేది లేదు.. తలసాని శ్రీనివాస్ యాదవ్ ధ్వజం

**హైదరాబాద్, ఫిబ్రవరి 1:** కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాలరాస్తున్నదని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. 160 సీఆర్‌పీసీ నోటీసులను తుంగలో తొక్కేలా పోలీసులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.మున్సిపల్ ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే సిట్ విచారణ పేరుతో కాంగ్రెస్ సర్కార్ డ్రామాలు ఆడుతోందని తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. బీఆర్ఎస్‌పై కక్షపూరిత



రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఎన్ని కుట్రలు చేసినా తలొగ్గేది లేదని.. ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు.మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి నల్ల బ్యాడ్జీలు, నల్లజెండాలతో బైక్ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని మాజీ మంత్రి సి.లక్ష్మారెడ్డి విమర్శించారు. కేసీఆర్‌ను సిట్ విచారణకు పిలవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సిట్ నోటీసులు, విచా రణ అంతా డ్రామా అని అన్నారు. కేసులో పసలేకనే రెండేళ్లుగా సాగదీస్తున్నారని విమర్శించారు.

# హైటెక్ సిటీలో క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ

**కొండాపూర్ :** ' క్యాన్సర్ ( భయం వద్దు అవగాహన ఉంటే విజయం మనదే' అంటూ హైటెక్ సిటీ మెడికవర్ క్యాన్సర్ ఇన్సిటిట్యూట్ ఆధ్వర్యంలో మహిళల కోసం ఆదివారం బైక్ ర్యాలీని నిర్వహించారు. ర్యాలీలో 100 మంది మహిళా రైడర్లు పాల్గొని క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు.ర్యాలీని మాదాపూర్




ట్రాఫిక్ డీసీపీ టీ సాయి మనోహర్, ఇండియా గ్లోబల్ అంబాసిడర్ మిజాలీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్మెట్ ధరించి ప్రయాణించడం మన ప్రాణాలకు రక్షణయితే, మహిళలు క్రమం తప్పకుండా స్క్రీనింగ్ పరీక్షలు చేసుకోవడం ద్వారా క్యాన్సర్ నుంచి రక్షించుకోగలమన్నారు. కార్యక్రమంలో వైద్యులు, ఔత్సాహిక రైడర్లు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవం బరాబర్ కేసీఆర్ సొత్తే రాధాకృష్ణ కొత్తపలుకుపై వై.సతీశ్‌రెడ్డి ధ్వజం

**హైదరాబాద్, ఫిబ్రవరి 1:** ఆత్మగౌరవం కేసీఆర్ సొత్తా అని ఆంధ్రజ్యోతిలో రాధాకృష్ణ రాసిన కొత్త పలుకుపై రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీశ్ రెడ్డి నిప్పులు చెరిగారు. తెలంగాణ ఆత్మ గౌరవం బరాబర్ కేసీఆర్ సొత్తే అని స్పష్టం చేశారు. ఎందుకంటే.. తెలంగాణ ఆత్మగౌరవాన్ని తమ చేతుల్లో పెట్టుకుని.. ఈ ప్రాంతాన్ని కొం దరు పాలకులు ఎడారిలా మారిస్తే.. ప్రాణాలకు తెగించి కొట్లాడి పచ్చని




మాగాణంలా మార్చాడని వివరించారు.తెలంగాణ అస్తిత్వంపై జరుగుతున్న దాడి తనపై జరుగుతున్న దాడిగా భావించాడని సతీశ్ రెడ్డి తెలిపారు. తెలంగాణ బిడ్డలపై చూపుతున్న వివక్షను తనపై చూపుతున్న వివక్షగా భావించాడని అన్నారు. తెలంగాణ ప్రాంత ప్రజలను బానిసలుగా చూసి హేళన చేసిన రోజులను చూసి చలించిపోయాడని పేర్కొన్నారు. పదవులను గడ్డిపోచలా పారేసి.. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమం చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు కానివ్వబోమని ఎంతమంది అడ్డుత గిలినా.. అడ్డంకులన్నీ దాటి తెలంగాణ ప్రజల దశాబ్దాల కల అయిన ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ధీరుడు కేసీఆర్ అని కొనియాడారు. కాబట్టి ఖచ్చితంగా తెలంగాణ ఆత్మగౌరవం కేసీఆర్ సొత్తే అని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని తీసుకొచ్చి పదేళ్లలోనే దేశంలోనే అగ్రగామిగా.. అభివృద్ధికి ఉదాహరణగా మార్చాడని.. తెలంగాణ గొప్పదనాన్ని ప్రపంచానికి చాటి చెప్పాడని.. కాబట్టి తెలంగాణ ఆత్మ గౌరవం కేసీఆర్ సొత్తే అని అన్నారు.వానాకాలంలోనూ గుక్కెడు నీళ్లకు అల్లాడిన నేలలో... ఎండా కాలంలోనూ గంగమ్మ పరవళ్లు తొక్కేలా చేశాడు కేసీఆర్ అని వై.సతీశ్ రెడ్డి కొనియాడారు. వలసల తో వలవల ఏడ్చిన తెలంగాణ కన్నీటిని తుడిచి.. రాష్ట్రాన్ని కడుపులో పెట్టుకుని కన్నబిడ్డలా చూసు కున్నాడని తెలిపారు. కక్షలు కార్పణ్యాలు లేకుండా అన్ని ప్రాంతాల ప్రజలను.. అన్ని వర్గాల ప్రజల ను సమానంగా చూసి.. ఒక ప్రశాంతమైన, సుభిక్షమైన తెలంగాణను నిర్మించాడు. కాబట్టి తెలంగా ణ ఆత్మగౌరవం కేసీఆర్ సొత్తే అని స్పష్టం చేశారు. దీనికి ఎవరూ సర్టిఫికేట్ ఇవ్వాల్సిన అవసరం లేదని తెలిపారు. తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ ఉన్నారు.. కేసీఆర్ గుండెల్లో తెలంగాణ ఉందని పేర్కొన్నారు. కేసీఆర్ అంటే తెలంగాణ.. తెలంగాణ అంటే కేసీఆర్ అని అన్నారు.

# ఎర్రవల్లి ఫామ్‌హౌస్ నుంచి నందినగర్‌కు కేసీఆర్ పోలీసుల అలర్ట్

**హైదరాబాద్, ఫిబ్రవరి 1:** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్ రావు (కేసీఆర్) సిట్ విచారణకు హాజరుకానున్న నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఆదివారం ఉదయం ఎర్రవల్లి ఫామ్‌హౌస్ నుంచి నందినగర్ నివాసానికి కేసీఆర్ చేరుకున్నారు. సిట్ విచారణ సందర్భంగా నందినగర్ నివాసం చుట్టూ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇంటి నాలుగు వైపులా బారికేడ్లు అమర్చి, పరిసర ప్రాంతాల్లో తనిఖీలు



నిర్వహిస్తున్నారు పోలీసులు.సిట్ విచారణ మధ్యాహ్నం 3 గంటలకు నందినగర్ నివాసంలోనే జరుగనుంది. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకుని ఆందోళనలు చేసే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా పోలీసులు అప్రమత్తమయ్యారు. నిలోఫర్ కేఫ్‌తో పాటు సమీపంలోని రెస్టారెంట్లు, కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్ద భద్రతను మరింత పెంచారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు హై అలర్ట్‌లో ఉన్నారు.ట్రాఫిక్ ఆంక్షలు విధించి, వాహనాల మళ్లింపులు చేపట్టారు. బీఆర్ఎస్ నేతలు ఈ విచారణను రాజకీయ ప్రతీకారంగా చూస్తున్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా నేతలు నిరసనలకు పిలుపునిచ్చారు. అడ్డంకులన్నీ దాటి తెలంగాణ ప్రజల దశాబ్దాల కల అయిన ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ధీరుడు కేసీఆర్ అని కొనియాడారు.అయితే శాంతియుతంగా నిరసనలు చేపట్టాలని సూచించారు. దీంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.కేసీఆర్ నివాసానికి సిట్ టీవ్‌కేసీఆర్‌ను విచారించేందుకు సిట్ టీమ్ నందినగర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా కేసీఆర్ ఇంట్లోని విచారణ గదిని పరిశీలించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సాంకేతిక ఆధారాలను, ఎలక్ట్రానిక్ పరికరాలను కేసీఆర్ నివాసానికి సిట్ టీమ్ తరలించింది.

# టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌పై బదిలీ వేటు



**అమరావతి, ఫిబ్రవరి 1 :** తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌పై ( ఏపీ ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. ఆయన స్థానంలో ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ రవిచంద్రకు టీటీడీ ఈవోగా ఫుల్ అడిషనల్ ఛార్జ్ అప్పగిస్తూ కూటమి సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీవారి లడ్డూ ప్రసాదంలో ఉపయోగించే నెయ్యిలో రసాయనాల మిశ్రమం కలవడంపై సీబీఐ సిట్ అధికారులు ప్రభుత్వానికి లేఖ రాశారు. ఆనాడు టీటీడీ బోర్డు తీసుకున్న నిర్ణయాలను అనిల్ కుమార్ సింఘాల్ గుడ్డిగా అమలు చేశారని లేఖలో సిట్ అధికారులు పేర్కొన్నారు. అప్పుడు, ఇప్పుడు టీటీడీ ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్, ఆయన తర్వాత వచ్చిన ధర్మారెడ్డి, ఆర్థిక సలహాదారుడు బాలాజీలు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని సిట్ అధికారులు లేఖలో ప్రస్తావించారు. ఈ క్రమంలోనే వీరిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిట్ అధికారులు లేఖ రాశారు. అధ్యయనం చేసి వెంటనే అనిల్ కుమార్ సింఘాల్‌పై బదిలీ వేటు వేసింది.

# బడ్జెట్‌లో ఏపీకి భారీ నిధులు.. అమరావతికి ప్రత్యేక ప్యాకేజీ



**ఢిల్లీ, ఫిబ్రవరి 1 :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పునర్నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 2026 బడ్జెట్‌లో పెద్దపీట వేసింది. మౌలిక సదుపాయాలు, గ్రామీణ అభివృద్ధి, విద్యారంగాలకు సంబంధించి స్పష్టమైన నిధుల కేటాయింపులు జరిగాయి. అమరావతి, ఏపీ మౌలిక సదుపాయాల నిధులుఅమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు వివిధ విభాగాల మంజూరయ్యాయి. అమరావతి ఇంటిగ్రేటెడ్ అర్బన్ డెవలప్‌మెంట్: ఐబీఆర్‌డీ ) నిధుల ద్వారా రూ.432.09 కోట్లు. రాజధాని అభివృద్ధికిమొత్తం: సుమారు రూ.1128.91 కోట్లు ప్రాథమి కంగా కేటాయించారు. పట్టణ తాగునీరు, మురుగునీటి పారుదల: ఏపీలోని పట్టణ ప్రాంతాల కోసం రూ.800 కోట్లు. రహదారులు, వంతెనలు: పునర్నిర్మాణ పనుల నిమిత్తం రూ.350 కోట్లు. గ్రామీణ రహదారులు: ఏపీ గ్రామీణ రోడ్ల ప్రాజెక్టులకు రూ.500.99 కోట్లు. వ్యవసాయం, పరిశోధన: ప్రకృతి వ్యవసాయం ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి సేద్యానికి ప్రోత్సాహకంగా రూ.155.32 కోట్లు కేటాయిం చారు. విద్యాసంస్థలకు కేంద్ర గ్రాంట్లు: కేంద్ర ప్రభుత్వం పలు విభాగాల ద్వారా ఏపీలోని ప్రముఖ ప్రైవేటు, ప్రభుత్వ విద్యా సంస్థలకు పరిశోధనా గ్రాంట్లను ప్రకటించింది. అణుశక్తి విభాగం నుంచి: ఎస్ఆర్ఎం అమరావతిగీతం విశ్వవిద్యాలయం (ఆంధ్రప్రదేశ్)అంతరిక్ష విభాగం నుంచి: అంతరిక్ష పరిశోధనలు, సాంకేతికత అభివృద్ధి కోసం ఈ క్రింది సంస్థలని ఎంపిక చేసింది. వీఆర్.సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజ్ (విజయవాడ)త్రిపుల్ ఐటీ శ్రీసిటిగీతం బెంగళూరు

# ఈ-పంటలో రైతులే నమోదు చేసుకోవచ్చు

**- వ్యవసాయ శాఖ డైరెక్టర్ జిలానీ వెల్లడి**



**అమరావతి:** ఈ-పంట నమోదులో స్వయంగా నమోదు చేసుకోవటానికి ప్రభుత్వం రైతులకు వెసులుబాటు కల్పించిందని వ్యవసాయ శాఖ డైరెక్టర్ మనజీర్ జిలానీ వెల్లడించారు. శనివారం జిల్లా వ్యవసాయ, మార్క్‌ఫెడ్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. జిలానీ మాట్లాడుతూ 'రైతు తాను సాగు చేస్తున్న పంటలను విధిగా ఈ-పంటలో నమోదు చేసుకోవాలి. గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఏపీఏఐఎంఎస్ 2.0 మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆధార్ నంబరు ద్వారా రిజిస్ట్రేషన్ చేసి, ఎంపీఐఎన్ సెట్ చేసుకోవాలి. ఆధార్ ఆధారంగా వెబ్‌ల్యాండ్ (ఆర్వోఆర్)తో అనుసంధానమైన రైతు భూ కమతాలు యాప్‌లో కనిపిస్తాయి. ఆర్ఎ?సకే సహాయకుడు పంట నమోదు చేయని భూముల వివరాలను రైతే స్వయంగా నమోదు చేసుకోవచ్చు. పంట నమోదు సమయంలో 20 మీటర్ల జియో రిఫరెన్స్ హద్దులతో పొలంలో ఫొటో తీసుకోవాలి. ఇందుకోసం రైతు తప్పనిసరిగా పొలంలోనే ఉండాలి. నమోదు చేసిన సమాచారాన్ని సంబంధిత ఆర్ఎ?సకే సహాయకుడి ధ్రువీకరణ కోసం పంపుతారు. పంట నమోదు స్థితిగతులపై రైతులకూ సమాచారం ఇస్తారు. ఏపీఎయిమ్స్ యాప్ ద్వారా ఆర్ఎ?సకే సిబ్బంది వివరాలన్నీ పరిశీలించి, ఆమోదిస్తారు. వివరాలు సరిగ్గా లేకపోతే గ్రీవెన్స్‌లో నమోదుకు అవకాశం ఇస్తారు. ఈ సౌకర్యాన్ని స్మార్ట్ ఫోన్ ఉన్న రైతులు వినియోగించుకోవచ్చు' అని జిలానీ తెలిపారు.

# అంబటిపై దాడి కేంద్ర హోంశాఖకు వైసీపీ ఫిర్యాదు




**అమరావతి :** వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు పై దాడి, హత్యాయత్నంపై వైసీసీ కేంద్ర హోంశాఖకు ఫిర్యాదు చేసింది. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఆరోపిస్తూ లేఖ రాసిందని సీనియర్ నాయకుడు, వైసీపీ పార్లమెంటరీ నాయకుడు వైవి సుబ్బారెడ్డి వివరాలను వెల్డించారు. అంబటిపై టీడీపీ గూండాల దాడి, అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ప్రతిపక్షాల నాయకుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. కాపాడాల్సిన పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని, ఫలితంగా అంబటి ఇంటిపై రాళ్లు, కర్రలతో దాడికి దిగి ఆస్తులు, వాహనాలను ధ్వంసం చేశారని పేర్కొన్నారు. ఏపీలో శాంతి భద్రతల పునరుద్ధరణకు వెంటనే జోక్యం చేసుకోవాలని కోరినట్లు వివరించారు. ఏపీలో పరిస్థితులు మరింత దిగజారకుండా తగిన చర్యలు తీసుకోవాలనికోరారు.

# విజినరీ లీడర్‌కు దురదృష్టకరమైన ప్రతిపక్షం బాధాకరం: ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై టీడీపీ నేతలు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీఎంపై అంబటి చేసిన వ్యాఖ్యలను టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఖండించారు. అలాంటి కామెంట్స్ దురదృష్టకరమన్నారు. అంబటి వ్యాఖ్యలు సరికావని.. ఆయన బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి.. చంద్రబాబు నాయుడును కాల్చి చంపాలని కామెంట్ చేశారని గుర్తుచేశారు. అంతేకాకుండా, సీఎం కుటుంబ సభ్యులను కూడా దూషించారని ఫైర్ అయ్యారు. వైసీపీ నేతల వ్యాఖ్యలు చూస్తే బాధేస్తోందన్నారు ఎంపీ. తిరుమల లడ్డు అంశాన్ని డైవర్ట్ చేసే విధంగా శనివారం (జనవరి 31) వైసీపీ నేతలు వ్యవహరించారని విమర్శించారు. వ్యవస్థలను ఇబ్బందులకు గురి చేసే విధంగా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పక్క రాష్ట్రాలలో హుందాతనంగా ఉండే విధంగా రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. భావితరాలకు మన మాటలు మార్గదర్శకంగా ఉండాలి తప్ప తప్పుడు మార్గం ఉండకూడదని ఎంపీ సూచించారు. ఒక విజినరీ లీడర్‌కు దురదృష్టకరమైన ప్రతిపక్షం ఉండడం బాధాకరమన్నారు ఎంపీ. 18 నెలల అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నేతలు ఇష్టం వచ్చినట్లు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారన్నారు. వైసీపీ నేతలకు జ్ఞానోదయం కలగాలని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు హితవుపలికారు.

# ఏపీ టూరిజానికి ఊపిరి కేంద్ర బడ్జెట్‌లో కీలక ప్రకటనలు ఆ ప్రాంతాల దశ తిరిగినట్టే



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌లో ఏపీకి శుభవార్తలు అందాయి. అరకు వ్యాలీలో మౌంటెన్ ట్రైన్లు, పులికాట్ సరస్సు వద్ద బర్డ్ వాచింగ్ రూట్స్ ఏర్పాటు వంటి నిర్ణయాలను ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఈ నిర్ణయాలు అమలైతే ఆయా ప్రాంతాలు పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందుతాయని అధికారులు చెప్తున్నారు. వీటితో పాటుగా ఏపీలో రేర్ ఎర్త్ కారిడార్ల ఏర్పాటును సైతం ఆర్థికమంత్రి ప్రకటించిన సంగతి తెలిసిందే. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం2026 కేంద్ర బడ్జెట్?లో ఏపీకి కేంద్ర ప్రభుత్వం శుభవార్త వినిపించింది. 2026 బడ్జెట్ ప్రసంగం సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ .. ఏపీకి గుడ్ న్యూస్ చెప్పారు. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూకశ్మీర్, తూర్పు కనుమలలోని అరకు వ్యాలీ, పశ్చిమ కనుమలోని పొదిగైమలై ప్రాంతాలలో మౌంటెన్ ట్రైన్లు ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని వెల్లడించారు. అలాగే ఏపీ, తమిళనాడు, కేరళ, ఒడిశాలలో రేర్ ఎర్త్ కారిడార్లను సైతం ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అలాగే పులికాట్ సరస్సు చుట్టూ పక్షుల అందాలను వీక్షించేలా బర్డ్ వాచింగ్ రూట్స్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మరోవైపు అరకు వ్యాలీకి మౌంటెన్ ట్రెయిన్లు ప్రకటించిన నేపథ్యంలో.. ఆ ప్రాంతం పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పర్యాటక రంగం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 20 కీలకమైన ప్రాంతాలను గుర్తించిందని.. వీటిని డెవలంమెంట్ హబ్‌గా తీర్చిదిద్దుతామని నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ క్రమంలోనే అరకు వ్యాలీని ట్రెక్కింగ్, ఎకో టూరిజమ్, స్కిల్ డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రచిస్తున్నా రు. దీంతో అరకు వ్యాలీకి మంచిరోజులు వచ్చినట్లేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నా యి. మరోవైపు కేంద్ర బడ్జెట్ 2026-27లో ఏపీకి మరిన్ని శుభవార్తలు అందాయి. రేర్ ఎర్త్ కారిడార్ల ఏర్పాటుతో పాటుగా కేంద్ర ప్రభుత్వం ఏడు హైస్పీడ్ రైల్ కారిడార్లను ప్రకటించిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ - బెంగళూరు, హైదరాబాద్ చెన్నై, చెన్నై బెంగళూరు మధ్య హైస్పీడ్ రైల్ కారిడార్లను ప్రకటించారు. ఈ మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లు ఏపీ మీదుగా వెళ్తాయని అధికారులు చెప్తున్నారు. మరోవైపు కేంద్ర బడ్జెట్‌పై కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రశంసలు కురిపించారు. కేంద్ర బడ్జెట్ రాష్ట్ర ప్రభుత్వాలకు ఆర్థిక తోడ్పాటు అందిస్తుందన్న రామ్మోహన్ నాయుడు.. ఏపీకి అధిక కేటాయింపులు జరగటంపై హర్షం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లాలో కొబ్బరి పంటకు తోడ్పాటు అందించేలా కొబ్బరి ప్రోత్సాహక పథకం తేవటంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం ఆ ప్రాంతానికి మళ్లీ పూర్వ వైభవాన్ని తెస్తుందని రామ్మోహన్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు. అలాగే జీడి పంటకు తోడ్పాటు అందించేలా బడ్జెట్ కేటా యింపులు ఉండటం శుభపరిణామని రామ్మోహన్ నాయుడు అన్నారు.

# కేంద్ర బడ్జెట్ భేష్ నిర్మలమ్మపై రామ్మోహన్ నాయుడు ప్రశంసలు



**ఢిల్లీ, ఫిబ్రవరి1:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం (ఫిబ్రవరి 1న) ఆర్థిక బడ్జెట్ 2026-27ను పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టారు. ఈ బడ్జెట్‌పై అనేక మంది ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇదే సమయంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకూడా నిర్మలమ్మ బడ్జెట్‌ను ప్రశంసించారు. వరుసగా తొమ్మిదోసారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ దేశాభివృద్ధి, ఆర్థిక క్రమశిక్షణ, మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్యం, రైతులు, యువత మీద ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. బడ్జెట్‌పై ఆయన ప్రకటన విడుదల చేశారు. విదేశీ టూర్లపై పన్ను తగ్గింపు పౌర విమానయాన రంగానికి మరింత ఊతమిస్తుందని తెలిపారు. 'ప్రధాన మంత్రి వికసిత్ భారత్' లక్ష్యాలను మరింత వేగంగా చేరుకునేందుకు సాయపడుతుందని అన్నారు. అదేవిధంగా పౌర విమానాల విడిభాగాలపై ట్యాక్స్ తగ్గించడం శుభపరిణామమని తెలిపారు. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ స్థిరమైన ఆర్థిక విధానంతో పాటూ పెట్టుబడులు సంస్కరణలపై ప్రత్యే దృష్టి పెట్టడం ద్వారా.. దేశానికి మరింత ప్రగతిని, సుస్థిర అభివృద్ధిని తీసుకురాగలిగిందని ఆయన అన్నారు. కొత్త ఆదాయపు పన్ను చట్టం సామాన్యులను మరింత ఆకర్షిస్తోందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఏడు నగరాల మధ్య హై స్పీడ్ కారిడార్లు, టూరిజం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక, డేటా సెంటర్ల ఏర్పాటుకు తోడ్పాటు అందివ్వడం.. ఇలా బడ్జెట్ 2026-27లోని ప్రతి అంశం ప్రగతిని సూచిస్తోందని అన్నారు. 2026-27కి కేంద్ర పెట్టుబడులను గతంలో కంటే అధికంగా రూ.12.2 లక్షల కోట్లకు పెంచడం ద్వారా ప్రభుత్వం తన విజన్ ఏంటనేది స్పష్టం చేసిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లాలోని ప్రధాన పంటగా ఉన్న కొబ్బరి పంటకు తోడ్పాటు అందించే విధంగా తీసుకున్న నిర్ణయం.. ఉద్దాన ప్రాంతానికి మళ్లీ పూర్వ వైభవాన్ని తెస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అదే విధంగా జీడి పంటకు కూడా తోడ్పాటు నిధులు కేటాయించడం శుభపరిణామమని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

# కోనసీమ కొబ్బరికి మంచి రోజులు బడ్జెట్‌లో శుభవార్త చెప్పిన నిర్మలమ్మ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర బడ్జెట్ 2026-27లో కొబ్బరి సాగును ప్రోత్సహించే అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టారు. ప్రధానంగా తీరప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాల ద్వారా కొబ్బరి ఉత్పత్తి పెంపు, అధిక విలువ జోడింపు, రైతుల ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా కేంద్ర ం కొత్త పథకం తీసుకొచ్చింది. కొబ్బరి ఉత్పత్తి, ప్రాసెసింగ్ కోసం ప్రత్యేక కార్యక్రమం ప్రారంభించనున్నట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. దీని ద్వారా కొబ్బరి ఎగుమతులు, ఉత్పాదకతను పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. కోకో, జీడిపప్పుతో పాటు కొబ్బరి సాగుకు ప్రోత్సహి ంచనున్నట్టు ఆమె చెప్పారు. ఈ పథకం ద్వారా కొబ్బరి ఉత్పత్తి చేసే రాష్ట్రాల్లో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు పేర్కొన్నారు. తీర ప్రాంతాల్లో కొబ్బరి, గంధం చెట్ల ఏర్పాటుకు ప్రోత్సాహం, కాపులేని చెట్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు, జీడిపప్పు, కోకో ఉత్పత్తి, గంధం చెట్ల వనాలు, బాదం, పైన్‌నట్స్ కోసం ప్రత్యేక పథకం ప్రవేశపెట్టారు. కాగా, ఇప్పటికే బడ్జెట్‌కు ముందు కొబ్బరి పంటకు కనీస మద్దతు ధర పెంపును క్యాబినెట్ ఆమోదించింది. మిల్లింగ్ కొబ్బరి క్వింటాలుకు రూ.12,027గా, బాల్ కొబ్బరి క్వింటాలుకు 12,500గా నిర్ణయించారు. కాగా, కేంద్రం ప్రకటించిన కొత్త పథకం ద్వారా కొబ్బరి అధికంగా సాగు చేసే ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో రైతులకు ప్రయోజనం కలగనుంది. ఏపీలోని కోనసీమ, శ్రీకాకుళంలోని ఉద్ధానంలో కొబ్బరి అధికంగా సాగు చేస్తున్నారు. కోనసీమలో చెట్లు పాతబడిపోవడం వల్ల రైతులు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. వీటికి తోడు తెగుళ్లు, వాతావరణ మార్పులు, సాగు విస్తీర్ణం తగ్గిపోవడం ప్రధాన సమస్యలుగా మారాయి. "వ్యవసాయ ఉత్పత్తిని వైవిధ్య పరచడానికి, ఆదాయాలను పెంచడానికి, ప్రభుత్వం తీరప్రాంతాలలో కొబ్బరి, గంధం, కోకో, జీడిపప్పు, ఈశాన్యంలో అగర్వుడ్, యు వాల్నట్, బాదం, పైన్ వంటి అధిక విలువ కలిగిన పంటలకు మద్దతు ఇస్తుంది. పాత చెట్లను పునరుజ్జీవింపజేయడం, అధిక సాంద్రత గల సాగును విస్తరించడం, గ్రామీణ యువతను ప్రోత్సహించడం వాటి ద్వారా విలువ పెంపునకు ప్రత్యేక కార్యక్రమాలు దృష్టి సారిస్తాయి" అని నిర్మలా సీతారామన్ తెలిపారు. ప్రపంచంలో అతిపెద్ద కొబ్బరి ఉత్పత్తిదారు అయిన భారత్.. కొబ్బరి సాగుచేసే రాష్ట్రాల్లో కాపులేని చెట్లను మెరుగైన రకాలతో భర్తీ చేయడం వంటి చర్యల ద్వారా ఉత్పాదకతను పెంచే లక్ష్యంతో కొత్త కొబ్బరి ప్రోత్సాహక పథకాన్ని తీసుకొచ్చింది. దాదాపు 10 మిలియన్ల మంది రైతులు 30 మిలియన్ల మంది ఈ సాగుపై ఆధారపడి జీవిస్తున్నారు.

# ఏపీ హైకోర్టు సంచలన తీర్పు వారి ఎంపిక ప్రక్రియ చట్టరీత్యా చెల్లదు




**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక తీర్పు వెల్లడించింది. రేషన్ డీలర్ల ఎంపిక ప్రక్రియను నిలిపివేయాలని ఆదేశించింది. రేషన్ డీలర్ల ఎంపిక కోసం రాత పరీక్షతో సమానంగా ఇంటర్వ్యూకు 50 మార్కులు కేటాయించడాన్ని తప్పు పట్టిన హైకోర్టు.. కొత్త మార్గదర్శకాలు జారీ చేసేంతవరకు డీలర్ల ఎంపిక ప్రక్రియను నిలిపివేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది. అయితే ఇదే అంశంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గతంలోనే ఆదేశాలిచ్చినా.. ప్రభుత్వం దాన్ని అమలు చేయకపోవడం పట్ల హైకోర్టు తీవ్రంగా స్పందించింది. కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా జరిగిన డీలర్ల ఎంపిక ప్రక్రియ చట్టరీత్యా చెల్లదని కోర్టు స్పష్టం చేసింది. ఏపీలో రేషన్ డీరల్ నియామకం కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే రాత పరీక్షతో సమానంగా ఇంటర్వ్యూకు కూడా 50 మార్కులు కేటాయిస్తూ.. 2011లో జీవో-4ను జారీ చేసింది. అయితే హైకోర్టు అప్పుడే దీన్ని కొట్టివేసింది. అయినా సరే ప్రభుత్వం.. 50 మార్కులతోనే ఎంపిక ప్రక్రియ చేపట్టింది. దీన్ని తీవ్రంగా తప్పుపట్టిన కోర్టు.. ఇది న్యాయస్థానం ఆదేశాలను ధిక్కరించడమే అవుతుందని స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా చేపట్టిన డీలర్ల ఎంపిక ప్రక్రియ చట్టరీత్యా చెల్లదని కోర్టు తేల్చి చెప్పింది. రేషన్ డీలర్ల ఎంపిక ప్రక్రియలో గతంలో హైకోర్టు జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా.. మార్కులను నిర్ణయించాలని హైకోర్టు ఏపీ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుత కేసులో పిటిషన్‌ను కొట్టేస్తూ.. ఈ అంశంలో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును రద్దు చేస్తున్నట్లు ధర్మాసనం ప్రకటించింది. కొత్త ఎంపిక ప్రక్రియ ప్రారంభించాలంటూ ప్రభుత్వానికి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం శుక్రవారం కీలక తీర్పు వెల్లడించింది. అసలేం జరిగిందంటే. 2012, ఫిబ్రవరితి 9న విజయనగరం జిల్లాలోని సాలూరులో ఉన్న షాపు నంబర్--15కు రేషన్ డీలర్‌ని నియమించేదుకుగాను పార్వతీపురం ఆర్డీవో 14 సంవత్సరాల క్రితం నోటిఫికేషన్ జారీ చేశారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా రాత పరీక్షకు 50 మార్కులు.. ఇంటర్వ్యూకు 50 మార్కులు కేటాయిస్తున్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఫిబ్రవరి 9న నోటిఫికేషన్ విడుదల చేయగా.. ఫిబ్రవరి 26న రాత పరీక్ష నిర్వహించారు. ఈ క్రమంలో కోట నాగమణి అనే మహిళ రాతపరీక్షలో 50కి 50 మార్కులు సాధించారు. అయితే.. ఇంటర్వ్యూలో అర్హత సాధించలేదు. దీంతో ఆమెకు రేషన్ డీలర్ పోస్టు రాలేదు. ఈక్రమంలో రేషన్ డీలర్ ఎంపిక ప్రక్రియలో ఇంటర్వ్యూకి 50 మార్కుల కేటాయించే జీవోను సవాల్ చేస్తూ.. ఆమె హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ మొత్తం ఎంపిక ప్రక్రియ చట్టరీత్యా చెల్లదని తేల్చి చెప్పింది. కాబట్టి నాగమణి పిటిషన్‌ను కొట్టేస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును రద్దు చేసింది. కొత్తగా ఎంపిక ప్రక్రియ ప్రారంభించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.




## అండర్ 19 ప్రపంచ కప్: పాకిస్థాన్‌తో మ్యాచ్ మరోసారి విఫలమైన వైభవ్ సూర్యవంశీ

అండర్ 19 ప్రపంచ కప్‌లో భాగంగా పాకిస్థాన్‌తో టీమిండియా తలపడుతోంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కి దిగిన టీమిండియా.. కాస్త తడబడుతోంది. అయితే యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఔట్ అయిన తీరు ప్రస్తుతం చర్చనీయాంశం అయింది. ప్రత్యర్థి ఎవరైనా తన భారీ షాట్లతో విరుచుపడే వైభవ్.. పాక్‌తో మ్యాచ్ అనగానే కాస్త తడబడతాడు. అదే సీన్ మళ్లీ ఇప్పుడు కూడా రిపీట్ అయింది. అయితే ప్రస్తుతం మ్యాచ్(ఖఅనవతీ 19 ఔజ 2026)లో ఒకే బంతికి రెండుసార్లు ఔట్ అయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్నా.. ఆ అదృష్టాన్ని కాసేపు కూడా నిలబెట్టుకోలేకపోయాడు.అండర్ 19 ప్రపంచ కప్‌లో భాగంగా పాక్‌తో జరుగుతోన్న కీలక పోరులో వైభవ్(ఝఱఎష్ట్రఱజ రాబతీఝఱఝఎంష్ట్రఱ) ఆదిలో తనదైన శైలిలో మెరుపులు మెరిపించాడు. కేవలం 22 బంతుల్లోనే 5 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 30 పరుగులు సాధించి దూకుడుగా కనిపించాడు. అయితే 8వ ఓవర్‌లో జరిగిన డ్రామా గురించే ప్రస్తుతం చర్చ అంతా! పాక్ బౌలర్ మహమ్మద్ సయ్యం వేసిన ఆ ఓవర్ మూడో బంతికి వైభవ్ పుల్ షాట్ ఆడబోయాడు. బంతి బ్యాట్ పైభాగంలో తగిలి గాల్లోకి లేచింది. షార్ట్ మిడ్ వికెట్ వద్ద ఉన్న పాక్ ఫీల్డర్ హుజైఫాకు అది చాలా సులువైన క్యాచ్. కానీ అతను దాన్ని నేలపాలు చేశాడు.అయతే క్యాచ్ డ్రాప్ అవ్వగానే వైభవ్ రన్ కోసం పరిగెత్తాడు. నాన్ స్ట్రైకర్ ఆరోన్ జార్జ్ నిరాకరించడంతో వెనక్కి తిరగాల్సి వచ్చింది. అప్పటికే ఫీల్డర్ బంతిని వికెట్ల వైపు విసిరాడు. అక్కడ వికెట్ కీపర్ లేకపోవడం, డైరెక్ట్ హిట్ అవ్వకపోవడంతో వైభవ్ త్రుటిలో రనౌట్ ప్రమాదం నుంచి కూడా తప్పించుకున్నాడు. అంటే ఒక్క బంతిలోనే అతనికి రెండుసార్లు లైఫ్ దొరికింది. స్టేడియంలోని అభిమానులంతా వైభవ్ ఇక పాకిస్థాన్‌ను ఆడేసుకుంటాడని ఆశపడ్డారు. కానీ ఆ అదృష్టం ఎక్కువ సేపు నిలవలేదు. ఆ తర్వాతి బంతికే వైభవ్ అనవసరమైన షాట్‌కు ప్రయత్నించి వికెట్ కీపర్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. ఈ షాక్ నుంచి భారత్ తేరుకోకముందే అదే ఓవర్ చివరి బంతికి కెప్టెన్ ఆయుష్ మ్హాత్రే కూడా ఔట్ అయ్యాడు. ఆ తర్వాతి ఓవర్లోనే ఆరోన్ జార్జ్ క్లీన్ బౌల్డ్ అవ్వడంతో భారత్ కేవలం 47 పరుగులకే 3 కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.మరోవైపు 32 ఓవర్లకు టీమిండియా 4 వికెట్లు కోల్పోయి 147 పరుగులు చేసింది. వేదాంత్ త్రివేది(53లి) హాఫ్ సెంచరీ చేశాడు. మరో ఎండ్‌లో అభిజ్ఞాన్ కుందు(16లి) కొనసాగుతున్నాడు

# బడ్జెట్ డే స్టాక్ మార్కెట్ పరిస్థితి ఎలా ఉందంటే




కేంద్ర బడ్జెట్ 2026-27 సమర్పణ ముందు భారత ఈక్విటీ మార్కెట్లు ఫ్లాట్‌గా ట్రేడవుతున్నాయి. ఇండియా ఎ×శ 4.5 శాతానికి పైగా పెరగగా, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల అమ్మకాల నేపథ్యంలో మార్కెట్లు అస్థిరంగా ఉంటాయని నిపుణులు అంచనా. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తొలిసారి ఆదివారం బడ్జెట్ సమర్పిస్తున్నారు.కేంద్ర బడ్జెట్ కంటే ముందు ఫిబ్రవరి 1 (ఆదివారం)న భారత ఈక్విటీ మార్కెట్లు ఫ్లాట్‌గా ట్రేడవుతున్నాయి. అలాగే ప్రారంభ ట్రేడింగ్‌లో ఇండియా ఎ×శ 4.5 శాతానికి పైగా పెరిగింది. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిరంతర అమ్మకాల మధ్య షేర్ మార్కెట్లు అస్థిరంగా ఉంటాయని నిపుణులు భావిస్తున్నారు. 30-షేర్ల సెన్సెక్స్ 119.19 పాయింట్లు తగ్గి 82,388.97 వద్ద ప్రారంభమవగా, నిఫ్టీ 13.1 పాయింట్లు జోడించి 25,333.75 వద్ద ప్రారంభమైంది.గత ట్రేడింగ్ సెషన్‌లో సెన్సెక్స్ 82,269.78 వద్ద, నిఫ్టీ 50 25,320.65 వద్ద ముగిశాయి. కాగా ఈ రోజు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదవ బడ్జెట్‌ను సమర్పించనున్నారు. ఆదివారం నాడు ఏప్రిల్ 2026 నుండి మార్చి 2027 ఆర్థిక సంవత్సరం (2026-27) బడ్జెట్‌ను సమర్పించడం స్వతంత్ర భారతదేశ చరిత్రలో మొదటిది. 2026 బడ్జెట్ వృద్ధి వేగాన్ని కొనసాగించడానికి, ఆర్థిక క్రమశిక్షణను కొనసాగించడానికి, ఖా సుంకాలతో సహా ప్రపంచ వాణిజ్య ఘర్షణల నుండి ఆర్థిక వ్యవస్థను రక్షించగల సంస్కరణలను కలిగి ఉండటానికి చర్యలను ఆవిష్కరిస్తుందని భావిస్తున్నారు. ఈ క్రమంలో నేటి ప్రత్యేక ట్రేడింగ్ సెషన్‌లో నిపుణులు అస్థిరంగా ఉంటారని భావిస్తున్నారు.

# టీ20 ప్రపంచకప్‌నకు ముందే ఆ 4 సమస్యలకు దొరికిన పరిష్కారం




2026 టీ20 ప్రపంచ కప్‌నకు ముందు టీమ్ ఇండియా తమ ఆటతీరును, శైలిని గణనీయంగా మార్చుకుంది. న్యూజిలాండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ముగిసిన తర్వాత, జట్టు ముందున్న నాలుగు ప్రధాన సమస్యలకు విజయవంతంగా పరిష్కారం లభించిందని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ మార్పులు జట్టుకు, అభిమానులకు పెద్ద ఊరటనిచ్చాయి.1. ఓపెనర్లపై క్లారిటీ.మొదటి సమస్య జట్టు ఓపెనర్లు ఎవరనే దానిపై ఉన్న అనిశ్చితి నెలకొంది. సిరీస్‌కు ముందు ఇషాన్ కిషన్‌ను జట్టులోకి తీసుకోవడంతో, సంజూ సామ్సన్ భవిష్యత్తుపై ప్రశ్నలు తలెత్తాయి. అయితే, సిరీస్ పూర్తయ్యేసరికి సంజూ సామ్సన్ తన స్థానాన్ని కోల్పోయాడు. ఐదవ టీ20లో ఇషాన్ కిషన్ వికెట్ కీపింగ్ చేయడంతో, 2026 టీ20 ప్రపంచ కప్‌నకు ఇషాన్ కిషన్ మొదటి ఛాయిస్ వికెట్ కీపర్, ఓపెనర్‌గా ఉంటాడని స్పష్టమైన సంకేతం లభించింది. ఇది ఓపెనర్ల సమస్యకు స్పష్టమైన పరిష్కారం.2. తిలక్ వర్మపై సందేహాలు.రెండవ సమస్య యువ బ్యాట్స్‌మన్ తిలక్ వర్మ స్థితి. అతను ఎప్పుడు జట్టులోకి వస్తాడు, అతని పాత్ర ఏమిటని అనేకమంది ఆలోచించారు. ఇప్పుడు తిలక్ వర్మ వార్మప్ మ్యాచ్‌లకు సిద్ధంగా ఉన్నాడు. అతను ఫిట్‌నెస్ టెస్ట్‌ను విజయవంతంగా పూర్తి చేశాడని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (జూజు) ధృవీకరించింది. తిలక్ వర్మ జట్టులోకి తిరిగి వస్తే, అతను వన్-డౌన్ స్థానంలో ఆడతాడు. ఇది ఇషాన్ కిషన్ ఓపెనర్‌గా కొనసాగుతాడని మరింత ధృవీకరిస్తుంది, తద్వారా జట్టు బ్యాటింగ్ ఆర్డర్‌కు స్థిరత్వం వస్తుంది.3. సూర్యకుమార్ ఫాం.మూడవది, స్టార్ బ్యాట్స్‌మన్ సూర్యకుమార్ యాదవ్ ఫామ్‌కు సంబంధించిన ఆందోళనలు. గత కొంతకాలంగా సూర్యకుమార్ యాదవ్ రన్స్ చేయడంలో ఇబ్బంది పడుతున్నాడని, జట్టుకు భారంగా మారుతున్నాడని చాలామంది భయపడ్డారు. అయితే, 2026 జనవరి నెలలోనే అతను 2025 మొత్తం సాధించిన రన్స్‌కంటే ఎక్కువ రన్స్ చేసి పూర్తి ఫామ్‌లోకి తిరిగి వచ్చాడు. అతను సరైన సమయంలో ఫామ్‌లోకి రావడం జట్టుకు చాలా సానుకూల అంశం, ఇది అభిమానుల ఆందోళనలను తొలగించింది.4. టీమిండియా అప్రోచ్.చివరగా, 2026 ౨20 ప్రపంచ కప్‌కు టీమ్ ఇండియా అప్రోచ్ ఎలా ఉంటుందనే దానిపై ఉన్న సందేహాలు తొలగిపోయాయి. గతంలో, ఒక మూడు-నాలుగు సంవత్సరాల క్రితం, పవర్ ప్లేలో రెండు వికెట్లు పడితే టీమ్ ఇండియా రన్ రేట్‌ను నెమ్మది చేసి, 160-170 లక్ష్యంగా ఆడేది. అయితే, ఇప్పుడు జట్టు విధానం పూర్తిగా దూకుడుగా మారింది. వికెట్లు పడుతున్నప్పటికీ, బ్యాట్స్‌మెన్‌లు పరుగులు చేయడానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. 200 పైన టార్గెట్ సెట్ చేయడం, అవసరమైతే రికార్డులను బద్దలు కొట్టడం అనే లక్ష్యంతో ప్రతి బ్యాట్స్‌మెన్ ఆడుతున్నాడు. సిక్స్‌లు, ఫోర్‌లు కొట్టడానికి వెనుకాడడం లేదు. టీమ్ ఇండియా ఈ దూకుడు విధానాన్ని చూసిన తర్వాత, ఇతర జట్లు ఖచ్చితంగా వణికిపోతాయి. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికలు వేసుకోవాల్సిన ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# కంపెనీల మాయాజాలం.. పేరుకు రూ.18 లక్షల ప్యాకేజీ చేతికి ఇచ్చేది కేవలం రూ.6 లక్షలు! అది ఎలాగంటే




ఈ మధ్యకాలంలో ఐటీ రంగంలో భారీ ప్యాకేజీతో పలు కంపెనీలు యువతను హైర్ చేసుకుంటున్నాయి. ఆ నంబర్లు చూస్తుంటే.. మతి పోతుంది. ఏకంగా రూ.12 లక్షలు, రూ.15 లక్షలు, రూ.18 లక్షల ప్యాకేజీ అంటూ ఊదరగొడుతున్నాయి. కానీ వీటి వెనుక ఓ మాయాజాలం ఉంది. ఆఫర్ లెటర్‌పై ముద్రించిన లక్షలు తరచుగా ఆకర్షణీయంగా ఉంటాయి, కానీ పూర్తి మొత్తం వాస్తవానికి వారి బ్యాంక్ ఖాతాకు చేరుతుందా? అంటే చేరదు. ఇటీవల ఒక స్టార్టప్ వ్యవస్థాపకుడు లింక్డ్ఇన్‌లో కఠినమైన వాస్తవాన్ని వెల్లడించాడు. కంపెనీలు అధిక జుజ చూపించి అభ్యర్థులను ఎలా ఆకర్షిస్తాయి, వాస్తవ జీతం ఎలా ఉంటుందో వివరించాడు.రూ.18 లక్షల ఆఫర్ గురించి షాకింగ్ నిజంబ్లాక్స్ బ్లాక్ వ్యవస్థాపకుడు సాహిల్ ఠాకూర్ ఇటీవల సోషల్ మీడియాలో ఒక సంఘటనను పంచుకున్నారు. ఇది కార్పొరేట్ ప్రపంచంలో జీతాల నిర్మాణాల గురించి కొత్త చర్చకు దారితీసింది. తన విద్యార్థులలో ఒకరి కథను ఆయన వివరించారు, వారికి స్టార్టప్ నుండి సంవత్సరానికి రూ.18 లక్షల (ౡూూ) ఉద్యోగ ఆఫర్ లభించింది. ఈ సంఖ్య ఒక కొత్త విద్యార్థికి ఆకట్టుకునేలా అనిపించవచ్చు.సాహిల్ ఠాకూర్ ఈ ఆఫర్‌ను లోతుగా పరిశీలించినప్పుడు, ఈ 18 లక్షల రూపాయల ప్యాకేజీ వాస్తవానికి పలు షరతులతో కూడి ఉంటుంది. ఆఫర్ వివరణాత్మక విశ్లేషణలో ఉద్యోగి స్థిర మూల జీతం సంవత్సరానికి రూ.6 లక్షలు మాత్రమే అని తేలింది. దీని అర్థం నెలకు రూ.50,000 మాత్రమే అతని ఖాతాలో జమ అవుతాయి. మిగిలిన రూ.12 లక్షలు వేరే ఖర్చుల్లో కంపెనీ ఖాతాలోనే ఉండిపోతాయి.పనితీరు బోనస్‌ల భ్రమకంపెనీలు జీతం పెంచడానికి వివిధ లొసుగులను ఎలా జోడించాయో వివరించారు. రూ.18 లక్షల్లో రూ.4 లక్షలు "పనితీరు బోనస్" గా కేటాయిస్తారు. ఉద్యోగి తమ లక్ష్యంలో 120 శాతం సాధించినట్లయితే మాత్రమే ఈ బోనస్ చెల్లిస్తారు. వాస్తవమేమిటంటే ఈ లక్ష్యాలను నిర్వాహకులు నిర్దేశిస్తారు. అవి చాలా కష్టంగా ఉంటాయి.షేర్లుజీతం ప్యాకేజీని గణనీయంగా పెంచడానికి రూ.5 లక్షల విలువైన జుూూా లు (ఉద్యోగుల స్టాక్ ఎంపికలు) కూడా యాడ్ చేస్తారు. ఇవి కంపెనీ షేర్లు వీటి విలువ కంపెనీ ప్రస్తుత వాల్యుయేషన్ ఆధారంగా ఉంటుంది. ఉద్యోగి ఈ షేర్లను నాలుగు సంవత్సరాల కాలంలో వాయిదాలలో అందుకుంటారు. అతిపెద్ద ప్రమాదం ఏమిటంటే కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఞూూ)లో జాబితా చేయబడితే లేదా పెద్ద కంపెనీ కొనుగోలు చేస్తేనే ఈ షేర్లు అర్థవంతంగా మారతాయి. జరగకపోతే ఆ రూ.5 లక్షల విలువ సున్నాగా మారవచ్చు.


# టీ20 ప్రపంచ కప్ హిస్టరీలో 8 భారీ సెంచరీలు నంబర్ వన్ ప్లేస్ ఎవరిదో తెలుసా




2026 టీ20 ప్రపంచ కప్ కోసం రంగం సిద్ధమైంది. ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభమయ్యే ఈ టోర్నమెంట్‌లో 20 జట్లు టైటిల్ కోసం పోటీపడతాయి. మొదటి టీ20 ప్రపంచ కప్ 2007లో జరిగింది. అప్పటి నుంచి ఈ టోర్నమెంట్‌లో 11 సెంచరీలు నమోదయ్యాయి బ్రెండన్ మెకల్లమ్ (న్యూజిలాండ్): 2012 టీ20 ప్రపంచ కప్‌లో బంగ్లాదేశ్‌పై 58 బంతుల్లో 123 పరుగులు చేశాడు. 11 ఫోర్లు, 6 సిక్సర్లతో ఊచకోత కోశాడు. ఈ మ్యాచ్ పల్లికల్‌లో జరిగింది.క్రిస్ గేల్ (వెస్టిండీస్): 2007లో జరిగిన తొలి టీ20 ప్రపంచ కప్‌లో దక్షిణాఫ్రికాపై ఎడమచేతి వాటం ఓపెనర్ క్రిస్ గేల్ 57 బంతుల్లో 117 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్ జోహన్నెస్‌బర్గ్‌లో జరిగింది.అలెక్స్ హేల్స్ (ఇంగ్లాండ్): ఈ డాషింగ్ ఇంగ్లాండ్ ఓపెనర్ 2014లో శ్రీలంకపై 64 బంతుల్లో అజేయంగా 116 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్ చట్టోగ్రామ్‌లో జరిగింది.అహ్మద్ షెహజాద్ (పాకిస్తాన్): 2014లో మీర్పూర్‌లో జరిగిన టీ20 ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్‌పై పాకిస్తాన్ మాజీ ఓపెనర్ అహ్మద్ షెహజాద్ 62 బంతుల్లో అజేయంగా 111 పరుగులు చేశాడు.రిలే రస్సో (దక్షిణాఫ్రికా): సిడ్నీలో జరిగిన 2022 టీ20 ప్రపంచ కప్‌లో బంగ్లాదేశ్‌పై ఆఫ్రికన్ జట్టుకు చెందిన ఈ స్టార్ బ్యాట్స్‌మన్ 56 బంతుల్లో 109 పరుగులు చేశాడు.గ్లెన్ ఫిలిప్స్ (న్యూజిలాండ్): సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన 2022 టీ20 ప్రపంచ కప్‌లో శ్రీలంకపై స్టార్ కివీస్ క్రికెటర్ గ్లెన్ ఫిలిప్స్ 64 బంతుల్లో 104 పరుగులు చేశాడు.తమీమ్ ఇక్బాల్ (బంగ్లాదేశ్): 2016లో ధర్మశాలలో జరిగిన టీ20 ప్రపంచ కప్‌లో ఓమన్‌పై బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ తమీమ్ ఇక్బాల్ 63 బంతుల్లో అజేయంగా 103 పరుగులు చేశాడు.జోస్ బట్లర్ (ఇంగ్లండ్): సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన 2022 టీ20 ప్రపంచ కప్‌లో శ్రీలంకపై స్టార్ కివీస్ క్రికెటర్ గ్లెన్ ఫిలిప్స్ 64 బంతుల్లో 104 పరుగులు చేశాడు.

# సెమీకండక్టర్ మిషన్ కోసం రూ.40 వేల కోట్లు





కేంద్ర బడ్జెట్‌లో సెమీకండక్టర్ ఇండియా మిషన్ 2.0కు రూ.40 వేల కోట్లు కేటాయించారు. భారత్‌ను సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రంగా మార్చడమే లక్ష్యం. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, దేశీయంగా చిప్ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి ఇది కీలక అడుగు. బయోఫార్మా శక్తి పథకానికి రూ.10 వేల కోట్లు కేటాయించారు. ఊహించనట్టుగానే సెమీకండక్టర్ మిషన్ కోసం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించింది. (ఆదివారం) కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. దేశ సెమీ కండక్టర్ రంగం వృద్ధి కోసం సెమీకండక్టర్ ఇండియా మిషన్ 2.ఓ ప్రకటించారు. భారత్‌ను సెమీకండక్టర్ హబ్‌గా మార్చడంలో భాగంగా రూ.40 వేల కోట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. అలాగే రూ.10వేల కోట్లతో బయోఫార్మా శక్తి పథకాన్ని మంత్రి ప్రకటించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్‌ను సమర్పించారు. అంతకుముందు బడ్జెట్ పత్రాలను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు కేంద్ర మంత్రి అందజేశారు. కేంద్ర మంత్రివర్గం సమావేశమై బడ్జెట్‌కు ఆమోదం తెలిపింది. ఆ తర్వాత ఆర్థిక మంత్రి లోక్ సభలో బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు.సెమీకండక్టర్ మిషన్‌భారత్‌ను సెమీకండక్టర్ మిషన్ (×ూవీ) దేశాన్ని ఎలక్ట్రానిక్స్ తయారీ, డిజైన్ హబ్‌గా మార్చే లక్ష్యంతో రూ.76,000 కోట్ల బడ్జెట్‌తో ?కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మక పథకం ప్రారంభించింది. ఇది సెమీకండక్టర్ ఫ్యాబ్‌లు, డిస్‌ప్లే ఫ్యాబ్‌లు, చిప్ డిజైన్ తయారీకి 50 శాతం వరకు ఆర్థిక సహాయం అందిస్తుంది. సెమీకండక్టర్ రంగం వృద్ధి కోసం సెమీకండక్టర్ ఇండియా మిషన్ 2.0 కింద రూ.40,000 కోట్లు కేటాయించారు. భారతదేశంలో సెమీకండక్టర్, డిస్‌ప్లే ఎకో సిస్టమ్ నిర్మించడం, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం దీని ప్రధాన లక్ష్యం.



## రాజుభాయ్ సినిమాలోని ఆ పాటకు ఎన్నో కష్టాలు పడ్డా

తెలుగు సినిమా ప్రపంచంలో గేయ రచయితగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు సుద్దాల అశోక్ తేజ. దశాబ్దాలుగా ఎన్నో అద్భుతమైన పాటలతో అడియన్స్ హృదయాలు గెలుచుకున్నారు. సినీ పాటల ప్రపంచంలో తన ప్రస్థానం అద్భుతంగా, అనూహ్యంగా సాగిందని, ప్రతిరోజూ కొత్త అనుభూతినిస్తుందని అన్నారు. ఉత్సాహం, ఉత్కంఠ, భయం ఉండేవో, సంవత్సరాల తర్వాత కూడా అవే భావనలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ నిరంతర ఉత్సాహమే తన పాటల్లో సాంద్రత తగ్గకుండా చూస్తుందని ఆయన నమ్ముతారు. పాటల ప్రయాణంలో ఎప్పుడూ అలసట, లేదా ఇక చాలు అనే భావన రాలేదని అశోక్ తేజ అన్నారు. ఎందుకంటే పాట రాయడం అనేది ఒక ఉద్యోగం కాదని, అది ప్రతి ఒక్క సన్నివేశానికి ఒక కొత్త జీవితాన్ని ప్రసాదిస్తుందని వివరించారు. పాట కేవలం ప్రేక్షకులకో, నటులకో కాదని, రాస్తున్న రచయితకు కూడా ఒక కొత్త జీవితాన్ని ఇస్తుందని ఆయన అన్నారు. చాలామంది ఇతరులకు జీవితాన్ని ఇస్తామనే భ్రమలో ఉంటారని, కానీ ఒక్కొక్క పాట రచయిత జీవితాన్ని విశ్వరూపంగా తీర్చిదిద్దుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఒక రోజు అందమైన అమ్మాయి గురించి రాస్తే, మరుసటి రోజు విషాద మరణం గురించి రాయాల్సి ఉంటుందని, ఇలా వైవిధ్యమైన జీవితం ఎంత వైవిధ్యమైందో పాటల క్రియేషన్ కూడా అంతే వైవిధ్యంగా ఉంటుందని తెలిపారు.తన చిన్నతనంలోనే, ఐదవ తరగతిలో ఉన్నప్పుడే పాట తన బాట అని నిర్ణయించుకున్నట్లు అశోక్ తేజ వెల్లడించారు. నటించడం, నాటకాలు రాయడం, ఉపన్యాసాలు ఇవ్వడం వంటి అనేక ఇతర ప్రతిభలు ఉన్నప్పటికీ, ఆయన ప్రాధాన్యత ఎప్పుడూ పాటకే. ఆయన తండ్రి కూడా గేయ రచయిత కావడంతో, ఆయన ఇంట్లో పాట పుట్టకముందే వాతావరణం సిద్ధంగా ఉందని, దాన్ని "గీతావరణం"గా తెలిపారు. ఒక రచయిత తన పేరు చెప్పగానే పాట, పాట చెప్పగానే పేరు గుర్తొచ్చే స్థాయికి చేరుకోవడం చాలా ముఖ్యమని సుద్దాల అశోక్ తేజ అన్నారు.రచయితగా తన సృజనాత్మకతకు నిదర్శనంగా "రాజూ బాయ్" సినిమాలో చేపల గురించి రాసిన పాట గురించి చెప్పుకొచ్చారు. చేపల గురించి అవగాహన లేకపోయినా, అనేక మందికి ఫోన్ చేసి సమాచారం సేకరించి, "కొర్రమీనుకు సోరా చేపకు కళ్యాణం, జిల్లా రొయ్య మొప్ప నంది వైభోగం" వంటి అద్భుతమైన సాహిత్యాన్ని సృష్టించడం తనకు కత్తి మీద సాము లాంటి అనుభవమని పేర్కొన్నారు. ఇలాంటి సవాళ్లను స్వీకరించి, విభిన్నమైన పాటలను అందించడంలోనే నిజమైన సంతృప్తి ఉందని సుద్దాల అశోక్ తేజ తెలిపారు.

## చందమామ వచ్చేసిందిరోయ్ అందంలో తగ్గేదేలే అంటున్న కాజల్



హీరోయిన్ కాజల్ అగర్వాల్ కు ఉన్న క్రేజ్ గురించి తెలిసిందే. లక్ష్మీ కళ్యాణం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత తెలుగులో వరుస సినిమాల్లో నటించి స్టార్ డమ్ సంపాదించుకుంది. కెరీర్ ఫాంలో ఉన్నప్పుడే స్నేహితుడిని పెళ్లి చేసుకుని సినిమాలకు దూరమయ్యింది. చాలా కాలం తర్వాత ఇప్పుడు సోషల్ మీడియాలో ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి.టాలీవుడ్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దక్షిణాదిలో టాప్ హీరోయిన్లలలో ఒకరిగా మారిన కాజల్..కెరీర్ ఫాంలో ఉన్నప్పుడే తన స్నేహితుడు గౌతమ్ కిచ్లూని పెళ్లి చేసుకుని సినిమాలకు దూరంగా ఉంది. ఈ దంపతులకు నీల్ కిచ్లూ అనే బాబు ఉన్నారు. టాలీవుడ్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దక్షిణాదిలో టాప్ హీరోయిన్లలలో ఒకరిగా మారిన కాజల్..కెరీర్ ఫాంలో ఉన్నప్పుడే తన స్నేహితుడు గౌతమ్ కిచ్లూని పెళ్లి చేసుకుని సినిమాలకు దూరంగా ఉంది. ఈ దంపతులకు నీల్ కిచ్లూ అనే బాబు ఉన్నారు.పెళ్లి తర్వాత సినిమాలకు దూరంగా ఉంటున్న కాజల్.. సోషల్ మీడియాలో మాత్రం అందాల గత్తరలేపుతుంది. చాలా కాలం తర్వాత గ్లామర్ లుక్స్ లో ఫోటోస్ షేర్ చేసింది. నాలుగు పదుల వయసులోనూ ఏమాత్రం తగ్గని అందంతో కట్టిపడేస్తుంది కాజల్. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి. పెళ్లి తర్వాత సినిమాలకు దూరంగా ఉంటున్న కాజల్.. సోషల్ మీడియాలో మాత్రం అందాల గత్తరలేపుతుంది. చాలా కాలం తర్వాత గ్లామర్ లుక్స్ లో ఫోటోస్ షేర్ చేసింది. నాలుగు పదుల వయసులోనూ ఏమాత్రం తగ్గని అందంతో కట్టిపడేస్తుంది కాజల్. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి.లక్ష్మీ కళ్యాణం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన కాజల్.. తొలి చిత్రంతోనే నటిగా ప్రశంసలు అందుకుంది. ఆ తర్వాత చందమామ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. తెలుగులో ప్రభాస్, ఎన్టీఆర్, రామ్ చరణ్, నాగ చైతన్య వంటి స్టార్ హీరోలతో ఎన్నో హిట్స్ చేసింది ఈ అమ్మడు. లక్ష్మీ కళ్యాణం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన కాజల్.. తొలి చిత్రంతోనే నటిగా ప్రశంసలు అందుకుంది. ఆ తర్వాత చందమామ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. తెలుగులో ప్రభాస్, ఎన్టీఆర్, రామ్ చరణ్, నాగ చైతన్య వంటి స్టార్ హీరోలతో ఎన్నో హిట్స్ చేసింది ఈ అమ్మడు. తెలుగుతోపాటు తమిళంలోనూ వరుస హిట్స్ అందుకున్న ఈ అమ్మడు.. ఇప్పుడు సరైన ఆఫర్ కోసం ఎదురుచూస్తుంది. ప్రస్తుతం కాజల్ వయసు 40 సంవత్సరాలు. ఇప్పటికీ ఏమాత్రం తగ్గని అందంతో కట్టిపడేస్తుంది ఈ వయ్యారి. కాజల్ ఒక్క సినిమాకు రూ.2 కోట్లు తీసుకుంటుందని సమాచారం.తెలుగుతోపాటు తమిళంలోనూ వరుస హిట్స్ అందుకున్న ఈ అమ్మడు.. ఇప్పుడు సరైన ఆఫర్ కోసం ఎదురుచూస్తుంది. ప్రస్తుతం కాజల్ వయసు 40 సంవత్సరాలు. ఇప్పటికీ ఏమాత్రం తగ్గని అందంతో కట్టిపడేస్తుంది ఈ వయ్యారి. కాజల్ ఒక్క సినిమాకు రూ.2 కోట్లు తీసుకుంటుందని సమాచారం.నివేదికల ప్రకారం కాజల్ ఆస్తులు దాదాపు రూ.80 కోట్ల వరకు ఉన్నట్లు సమాచారం. అలాగే ఆమె సినిమాలతోపాటు యాడ్స్, బ్రాండ్ ప్రమోషన్స్ ద్వారా భారీగానే సంపాదిస్తుందని టాక్. ఇప్పుడు ఆమె సంవత్సరానికి రూ. 6 కోట్లు తీసుకుంటుందని అంచనా.నివేదికల ప్రకారం కాజల్ ఆస్తులు దాదాపు రూ.80 కోట్ల వరకు ఉన్నట్లు సమాచారం. అలాగే ఆమె సినిమాలతోపాటు యాడ్స్, బ్రాండ్ ప్రమోషన్స్ ద్వారా భారీగానే సంపాదిస్తుందని టాక్. ఇప్పుడు ఆమె సంవత్సరానికి రూ. 6 కోట్లు తీసుకుంటుందని అంచనా.

# క్లింకారకు ప్రమోషన్ మీ అన్నయ్య వెయిటింగ్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మరోసారి తండ్రైన సంగతి తెలిసిందే. ఆయన భార్య ఉపాసన శనివారం పండంటి కవలలకు జన్మినిచ్చింది. రామ్ చరణ్, ఉపాసన దంపతులకు బాబు, పాప జన్మించారని.. తమ ఇంట్లో ఆనందం డబుల్ అయ్యిందంటూ మెగాస్టార్ చిరంజీవి ట్విట్టర్ వేదికగా ప్రకటించారు. దీంతో మెగా ఫ్యామిలీతోపాటు ఫ్యాన్స్ సైతం సంతోషంలో మునిగిపోయారు. చిరంజీవి, రామ్ చరణ్ దంపతులకు అభిమానులు, సినీప్రముఖులు విషెస్ తెలుపుతున్నారు. ఈ క్రమంలోనే హీరో రామ్ చరణ్ దంపతులకు మెగా కోడలు.. వరుణ్ తేజ్ సతీమణి లావణ్య త్రిపాఠి అభినందనలు తెలియజేశారు. ట్వీన్స్ కు జన్మనిచ్చిన ఉపాసనకు కంగ్రాట్స్ తెలిపారు."హాయ్ చిట్టి కవలలు.. ఈ ప్రపంచంలోకి మీకు స్వాగతం.. ఇప్పటికే మిమ్మల్ని అందరూ ప్రేమిస్తున్నారు. క్లింకారకు ఇప్పుడు అఫీషియల్ గా అక్కగా ప్రమోషన్ వచ్చింది. మీతోపాటు పెరిగేందుకు.. అల్లరి చేసేందుకు మీ అన్నయ్య వాయువ్ ఎదురుచూస్తున్నాడు" అంటూ పోస్ట్ చేసింది. ప్రస్తుతం లావణ్య చేసిన పోస్ట్ నెట్టింట వైరలవుతుంది. లావణ్య త్రిపాఠి, హీరో వరుణ్ తేజ్ కొన్నాళ్లు ప్రేమలో ఉండి పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ దంపతులకు గతేడాది బాబు జన్మించగా.. వాయువ్ అని నామకరణం చేశారు.మరోవైపు రామ్ చరణ్, ఉపాసన దంపతులకు చిరు పెద్ద కుమార్తె సుష్మిత కొణిదెల శుభాకాంక్షలు తెలిపారు. 2026 సంవత్సరం ప్రారంభం నుంచే తమ కుటుంబానికి ఆనందాన్ని తెచ్చిందని.. చరణ్, ఉపాసనలు తనను మరోసారి అత్తయ్యను చేశారని అన్నారు. ఈసారి తమ ఆనందం రెట్టింపుగా ఉందని సుష్మిత తెలిపారు.





## హీరోగా సినిమా తీస్తానని చెప్పి ఆ నిర్మాత చిరంజీవికి హ్యాండ్ ఇచ్చాడట



ప్రతి వ్యక్తిలోనూ అభద్రతాభావం, భవిష్యత్తు గురించి భయం ఉండటం సహజం. సినిమా సెలబ్రిటీలు కూడా దీనికి అతీతులు కారు. ముఖ్యంగా ఎదుగుతున్న దశలో ఉన్న హీరోలకు ఈ భావం మరింత ఎక్కువగా ఉంటుంది. సినీ ఇండస్ట్రీ అనేది కలల ప్రపంచం అయినప్పటికీ, ఇందులోని పోటీ, అనిశ్చితి నటుల జీవితాలను ప్రభావితం చేస్తాయి. మెగాస్టార్ చిరంజీవి తన కెరీర్‌ను చాలా జాగ్రత్తతో ప్రారంభించారట. ఇండస్ట్రీలోని విషాద గాథల గురించి ఆయన చాలా విన్నారు. మద్రాసులోని పాండీ బజార్‌లో తగిన గుర్తింపు, సరైన అవకాశాలు దొరక్క నిరాశలో మునిగిన నటులు ఎక్కువగా ఉంటారని ఆయనకు తెలుసు. అంతేకాకుండా, మద్రాసు వెళ్లిన కొత్తల్లో సిగరెట్లు కాల్చడం, కిళ్లీ వేసుకోవడం వంటి అలవాట్లకు దూరంగా ఉండేవారు. కెరీర్ తొలినాళ్ళలో పారితోషికం విషయంలో కూడా ఆయనకు పెద్దగా పట్టింపు ఉండేది కాదు. నిర్మాతలు ఒక మొత్తం ఇస్తానని చెప్పి, చివరకు రూ.2000 ఇచ్చి సర్దుకోమన్నా, మారు మాట్లాడకుండా తీసుకున్న సందర్భాలు ఆయన జీవితంలో ఎన్నో ఉన్నాయట.ఒకరోజు సత్య చిత్ర సంస్థ నుంచి పిలుపు వచ్చింది. అడవిరాముడు లాంటి విజయవంతమైన చిత్రాన్ని నిర్మించిన పెద్ద సంస్థ కావడంతో, మంచి పాత్ర వస్తుందని ఆశతో వెళ్లారు. అక్కడ సంస్థ అధినేతలలో ఒకరైన సూర్యనారాయణ, హీరో కృష్ణతో కొత్త అల్లుడు అనే చిత్రంలో విలన్ పాత్ర చేయమని చెప్పారు. కైకాల సత్యనారాయణ ప్రధాన విలన్‌గా ఉన్నారని తెలిపారు. అప్పటికే చిరంజీవి ఆరని మంటలు, ఊరికిచ్చిన మాట లాంటి చిత్రాలలో హీరోగా నటిస్తున్నారు. అందుకే విలన్ పత్రాలు వేయడం లేదని చెప్పారట. కానీ సూర్యనారాయణ వదిలిపెట్టలేదు. "మీరు టాలెంట్ ఉన్న ఆర్టిస్ట్, హిందీలో శత్రుఘ్నసిన్హా వంటివారు విలన్ పాత్రలు వేయడం లేదా? పైగా త్వరలోనే మిమ్మల్ని హీరోగా పెట్టి సినిమా చేయాలని మేము అనుకుంటున్నాము," అంటూ నమ్మబలికి ఒప్పించారు. సత్య చిత్ర పెద్ద సంస్థ కావడంతో, రాఘవేంద్ర రావు వంటి దర్శకులతో వారికి పరిచయాలు ఉండటంతో, తాను నో అంటే వారికి చెడుగా చెబుతారేమోనని, అవకాశాలు పోతాయేమోనని చిరంజీవి ఆలోచించరు. త్వరలో హీరోగా సినిమా చేస్తారనే ఆశతో, విలన్ పాత్రకు అంగీకరించారట.కొత్త అల్లుడు చిత్రం పూర్తయింది. ఆ తర్వాత మళ్లీ హీరో కృష్ణతో కొత్తపేట రౌడీ చిత్రాన్ని సత్యనారాయణ, సూర్యనారాయణ ప్రారంభించారు. అందులో గెస్ట్ పాత్ర చేయమని చిరంజీవిని అడిగారు. హీరోగా సినిమా చేస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు గెస్ట్ పాత్ర వేయమంటారేమిటని చిరంజీవి మనసులో అనుకున్నారట. కానీ సూర్యనారాయణను గట్టిగా ప్రశ్నించలేదట. సూర్యనారాయణ మళ్లీ కొత్తపేట రౌడీలో పాజిటివ్ రోల్ అని, ఒక పాట కూడా ఉంటుందని, ఇది చేయమని, ఆ తర్వాత ఆయన హీరోగా చేయబోయే చిత్రానికి కథ సిద్ధమైందని, వచ్చే ఏడాది క్వీన్ ఎలిజబెత్ సొంత షిప్ బొంబాయి వస్తుందని, దానిలో షూటింగ్ చేయాలని ఇలా కొత్త ఆశలు చూపించి గెస్ట్ రోల్ చేయించారట.చిరంజీవి ఇలా విలన్, గెస్ట్ రోల్స్ చేయడం, ఆయనను హీరోగా పెట్టి సినిమాలు తీస్తున్న ఇతర నిర్మాతల నుంచి విమర్శలు వచ్చాయి. "మిమ్మల్ని హీరోగా మీరేమో విలన్, గెస్ట్ రోల్స్ చేస్తున్నారు, ఇది మా సినిమాలకు దెబ్బ కదా" అని వారు అనేవారట. వారికి నచ్చజెప్పి చిరంజీవి కొత్తపేట రౌడీ చిత్రంలో నటించారట. అయితే, సూర్యనారాయణ చెప్పిన కబుర్లన్నీ అబద్ధమని ఆ సినిమా విడుదలయ్యాక తెలిసింది. ఆయన మోసానికి చిరంజీవి బాధపడ్డారు. ఆపై చిరంజీవి క్రమక్రమంగా మంచి పేరు తెచ్చుకోవడమే కాకుండా.. బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకుని.. ఇప్పుడు టాలీవుడ్‌కు పెద్దన్నయ్యగా మారిన సంగతి మనకు తెలిసిందే

# హాస్యబ్రహ్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు



తెలుగు సినిమా పేరు చెబితే ప్రపంచానికి ముందుగా గుర్తొచ్చే ముఖం ఆయనది. ఆయన తెరపై కనిపిస్తే చాలు, ఒక్క డైలాగ్ కూడా చెప్పకుండానే థియేటర్లు నవ్వులతో దద్దరిల్లిపోతాయి. ఆయన ముఖంలోని హావభావాలు చూసి పరవశించని సినీ ప్రేమికుడు ఉండడు. వెయ్యికి పైగా సినిమాల్లో నటించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో తన పేరును సువర్ణాక్షరాలతో లిఖించుకున్న ఘనత ఆయనది. నవ్వు అనేది ఒక మందు అయితే, ఆ మందును తెలుగు ప్రజలకు కొన్ని దశాబ్దాలుగా ఉచితంగా పంపిణీ చేస్తున్న గొప్ప వైద్యుడు ఆయన. నేటి తరం సోషల్ మీడియా ప్రపంచంలో మీమ్స్ అనేవి ఆయన లేనిదే ఊపిరి పోసుకోలేవు. ఈరోజు(ఫిబ్రవరి 1) పుట్టినరోజు జరుపుకుంటున్న ఆ హాస్య బ్రహ్మ బ్రహ్మానందం ప్రస్థానం గురించి, ఆయన మన జీవితాల్లో నింపిన నవ్వుల గురించి ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం..గుంటూరు జిల్లాలోని సత్తెనపల్లిలో ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన బ్రహ్మానందం.. వృత్తిరీత్యా తెలుగు అధ్యాపకుడిగా పనిచేశారు. అయితే ఆయనలో ఉన్న కళాకారుడు ఆయనను వెండితెర వైపు నడిపించింది. జంధ్యాల దర్శకత్వంలో వచ్చిన సినిమాల ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఆయన, అతి తక్కువ కాలంలోనే టాలీవుడ్‌లో ఒక అనివార్యమైన నటుడిగా ఎదిగారు. బ్రహ్మానందం లేని సినిమా ఊహించుకోవడం కూడా ఒకప్పుడు కష్టంగా ఉండేది. చిన్న పిల్లల నుంచి ముసలి వారి వరకు ప్రతి ఒక్కరూ ఆయన కామెడీకి ఫ్యాన్సే.గిన్నిస్ రికార్డ్స్.ఒక నటుడిగా బ్రహ్మానందం సాధించిన విజయాలు సామాన్యమైనవి కావు. ఒకే భాషలో అత్యధిక సినిమాల్లో నటించిన నటుడిగా ఆయన గిన్నిస్ రికార్డును సొంతం చేసుకున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమకు ఆయన అందించిన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2009లో ఆయనను 'పద్మశ్రీ' పురస్కారంతో సత్కరించింది. ఐదు నంది అవార్డులు, ఆరు ఫిల్మ్ ఫేర్ అవార్డులతో పాటు ఎన్నో పురస్కారాలు ఆయనను వరించాయి. కేవలం హాస్యం మాత్రమే కాకుండా, గుండె బరువు ఎక్కించే ఎమోషనల్ పాత్రల్లో కూడా ఆయన తన నటనతో మెప్పించారు.మీమ్స్ రారాజు.ప్రస్తుత డిజిటల్ యుగంలో బ్రహ్మానందం క్రేజ్ మరో స్థాయికి చేరుకుంది. ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ ఏదైనా సరే.. ఒక ఎమోషన్‌ను వ్యక్తం చేయాలంటే బ్రహ్మానందం మీమ్ ఉండాల్సిందే. ఆయన చేసిన ప్రతి పాత్ర, ప్రతి ఎక్స్‌ప్రెషన్ ఈ రోజు మీమ్స్ రూపంలో మనల్ని నిత్యం పలకరిస్తూనే ఉన్నాయి. గూగుల్‌లో 'తెలుగు కామెడీ' అని వెతికితే వచ్చే మొదటి ఫోటో ఆయనదే కావడం విశేషం. ఎంతమంది కొత్త కమెడియన్లు వచ్చినా బ్రహ్మానందం స్థానం ఎప్పటికీ పదిలం.తగ్గని ఉత్సాహం.వయసు పెరుగుతున్నా బ్రహ్మానందం తనలోని ఉత్సాహాన్ని కోల్పోలేదు. కేవలం నటనకే పరిమితం కాకుండా అద్భుతమైన చిత్రలేఖనంతో కూడా ఆయన అందరినీ ఆశ్చర్యపరుస్తుంటారు. కరోనా సమయంలో ఆయన గీసిన పెన్సిల్ స్కెచ్‌లు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి. ఆధ్యాత్మిక చింతనతో పాటు పుస్తక పఠనంపై కూడా ఆయనకు మక్కువ ఎక్కువ. ఇటీవల వచ్చిన సినిమాల్లో కూడా తనదైన ముద్ర వేస్తూ నేటి తరం ప్రేక్షకులను కూడా అలరిస్తున్నారు. నవ్వడం ఒక భోగం, నవ్వించడం ఒక యోగం, నవ్వలేకపోవడం ఒక రోగం అని పెద్దలు చెబుతుంటారు. ఆ యోగాన్ని అందిపుచ్చుకుని కోట్లాది మందిని నవ్విస్తున్న బ్రహ్మానందానికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం మన బాధ్యత. ఆయన మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, మరెన్నో పాత్రలతో మనల్ని అలరించాలని కోరుకుందాం.

## ఆ ఒక్క సినిమాలో చేసిన పాత్ర వల్లే సినిమాలకు దూరమయ్యా



టాలీవుడ్ నటి రాశి తన వృత్తి పట్ల అంకితభావాన్ని, అభిమానులతో తనకున్న అనుబంధంపై ఇటీవల ఇంటర్వ్యూలో కీలక విషయాలను పంచుకున్నారు. తన దృష్టిలో మేకప్ వేసుకున్న తర్వాత కెమెరా ముందు నిలబడినప్పుడు రాశి అనే వ్యక్తి కనపడకూడదు. కేవలం తాను పోషించే పాత్ర మాత్రమే కనిపించాలని ఆమె పేర్కొన్నారు. ఇది తన వృత్తికి తాను ఇచ్చే గౌరవమని, కళామతల్లిని పూజించడమే కళాకారులందరి లక్ష్యమని ఆమె తెలిపారు. తాను విలన్ పాత్ర పోషించినప్పుడు.. ఒక 40 ఏళ్ల అభిమానికి జ్వరం వచ్చిందని, ఇది తనకు ఆ తర్వాత తెలిసిందని ఆమె అన్నారు. తన వల్ల ఎవరైనా నవ్వాలి, సంతోషంగా ఉండాలి తప్ప, తన పాత్ర కారణంగా ఒక వ్యక్తి జ్వరంతో బాధపడటం తనను ఎంతగానో కలచివేసిందని రాశి వివరించారు. ఈ సంఘటన తర్వాత, విలన్ పాత్రలతో పాటు సినిమాల నుంచి పక్కకు తప్పుకోవాలని తాను నిర్ణయించుకున్నానని తెలిపింది.తనను కలవాలని ఆశించిన ఇద్దరు మహిళా అభిమానులతో జరిగిన మీటింగ్ గురించి ఆమె పంచుకున్నారు. డైరెక్షన్ డిపార్ట్‌మెంట్‌లోని ఒక స్నేహితుడు ఈ విషయాన్ని తనకు చెప్పాడని, తాను లంచ్‌కి వెళుతున్న ఒక చిన్న ఫంక్షన్‌కి వారిని రమ్మని చెప్పానని రాశి తెలిపారు. ఆ అభిమానులు కారులో రాగా, వారిలో 50 ఏళ్లు పైబడిన ఒక వృద్ధురాలు తనను చూడగానే వణికిపోయి, కన్నీళ్లు పెట్టుకుందని ఆమె వివరించారు. ఆ అభిమాని 'స్నేహితులు' సినిమా నుంచి తనను చూడాలని ఎదురుచూస్తున్న చెన్నైకి చెందిన గైనకాలజిస్ట్ అని రాశి అన్నారు. తన పట్ల అభిమానులకున్న ఈ ప్రేమను చూసి తాను కంగారుపడ్డానని, వారిని కూర్చోబెట్టి మంచి నీళ్లు ఇచ్చానని ఆమె తెలిపారు. ఆ అభిమాని ఆనందంతో ఫోటో తీయడానికి తెచ్చిన ఫోన్ సైతం వణుకుతూ పట్టుకుందని ఆమె పేర్కొన్నారు. ఆ అభిమాని ఒక శారీని బహుమతిగా తెచ్చారని, అభిమానులకు వృత్తి అడ్డు రాదని, వారి భావోద్వేగాలు నిజమైనవని ఈ ఘటనలు నిరూపించాయని రాశి అన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794